నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

చెప్పులు కుట్టుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శ్రీనివాస్ మరణంతో ఆయన కుటుంబం రోడ్డున పడిందని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు నలగంటి రత్నమాల కోరారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నగరంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ మంగళవారం మరణించారు. విషయం తెలిసిన నలిగంటి రత్నమాల శ్రీనివాస్ మతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెప్పులు కొడుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శ్రీనివాస్‌పై ఆయన భార్య లక్ష్మి పిల్లలు శిరీష, అఖిల్, నిఖిల్ ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. శ్రీనివాస్ అనేక సందర్భాలలో ఎస్సీ కార్పొరేషన్ నుంచి లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎలాంటిసాయం లభించలేదన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం రూ.5లక్షల ఆర్థికసహాయం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,



ఇందిరమ్మ ఇల్లు, శ్రీనివాస్ భార్య లక్ష్మికి వితంతు పెన్షన్ వచ్చేలా చూడాలని మంత్రి కొండ సురేఖకు విజ్ఞప్తి చేశారు.. కార్యక్రమంలో శ్రీనివాస్ సోదరులు తిరుపతి, సాగర్, సీపీఐ(ఎం) నాయకులు అనిత, సౌందర్య, సునీతమ్మ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల్లో ఎక్సైజ్ ఎస్సై తనిఖీ

నవతెలంగాణ-పర్వతగిరి



వైన్స్ షాపుల యజమానులు ప్రభుత్వ నిబంధనల మేరకు సరుకును విక్రయించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్సై సరిత సూచించారు. వర్ధన్నపేట పట్టణంలోని రేణుక ఎల్లమ్మ వైన్స్‌ను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయ పాలన పాటించి మద్యాన్ని విక్రయించాలని సూచించారు.కొన్ని సందర్భాల్లో నిర్వాహకులు రాత్రి ప్రభుత్వ నిబంధనల మేరకు సమయ పాలన పాటించకుండా ముందుగానే షాపులు మూసి వేసి బెల్ట్ మొత్తం మద్యాన్ని షాపులకు తరలిస్తున్నారని పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ముమ్ముందు ఇలాంటి ఆరోపణలు రాకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆమె స్టాక్ రిజిస్టర్ పరిశీలించి మద్యం విలువలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్ల ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీలు ఉన్న సీట్లు, మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లో ఎంపీసీ, బైపిసి, సిఈసి, ఎంఈసి గ్రూపులలో ఉన్న ఖాళీల సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 22 చివరి తేదీ (22-06-2024) వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించగలరని కోరారు.

కురిసిన వర్షం.. మురిసిన రైతు

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షంతో రైతన్న మురిసి పోయాడు విత్తనాలు విత్తి వారం రోజులుగా వరుణుడు కరుణించక పోవడంతో రైతన్న కారు మబ్బుల వైపు కోటి ఆశలతో ఎదురు చూశాడు , సాయంత్రం కురిసిన వర్షంతో పత్తి విత్తనాలకు ప్రాణం పోసినట్లు అయిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ శివారులోని జాతీయ రహదారిపై వర్ధన్నపేటకు చెందిన గాయాల బాబు సోమవారం రాత్రి ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్నాడు. ఈ క్రమంలో వర్ధన్నపేట నుండి రాయపర్తికి వెళ్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ యాకూబ్ బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కేసీఆర్ కలిసిన అలంకానిపేట నేతలు


నవతెలంగాణ-నెక్కొండ



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో నెక్కొండ మండలం అలంకాని పేటకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరీయాదపూర్వకంగా కలిశారు. మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి, నెక్కొండ్ వైస్ ఎంపిపి కర్పూరపు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, వడ్డేపల్లి శ్రీనివాస్, గుంటుక సహదేవ్ కలిశారు.

పొదుపు సంఘం బీమా నగదు అందజేత

నవతెలంగాణ-సంగెం



మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార (పరిమిత)సంఘంలోని సభ్యులుగా ఉన్న ఎర్రబెల్లి నర్సయ్య ఇటీవల మతి చెందారు. అభయ నిధి ఇన్సూరెన్స్ తో పాటు ఒక్కటి క్లైమ్, రెండు క్లైమ్, బోనస్, పొదుపు డబ్బులు కలిపి మొత్తం, ఎర్రబెల్లి నర్సయ్య నామిని భార్య ఎర్రబెల్లి అరుణకు ఇన్సూరెన్స్ రూ.70,402లను సంఘ కార్యాలయంలో మంగళవారం ఆర్థిక చేయూత డబ్బులు మతుల బాధితుల కుటుంబాలకు అందజేశారు. అధ్యక్షుడు కాగితాల జగన్నాథచారి ఉపాధ్యక్షులు చిర్ర మొగిలి, డైరెక్టర్లు బీమా నగదు అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాగితాల జగన్నాథచారి, ఉపాధ్యక్షులు చిర్ర మొగిలి డైరెక్టర్లు చిర్ర చంద్రకాంత్, గాదే ఇంద్రయ్య, చింతాకుల సురేందర్, పెంతల సంపత్ ,మాచపత్రి వీరభద్రయ్య, చిర్ర స్వరాజ్యం, మెట్టుపల్లి బాబు, సంఘ గణకుడు కూచన కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే జీవకోటి మనుగడ


నవతెలంగాణ-నెక్కొండ



వాతావరణ సమతుల్యతను కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరి రక్షించుకోవడం ద్వారానే జీవ కోటి మనుగడ సాధ్యమని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవడం ముఖ్యమన్నారు. నర్సరీలలో అందిస్తున్న పువ్వులు ,పండ్ల మొక్కలను ,నీడనిచ్చే మొక్కలను విరివిగా నాటి కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ గీత, యాకయ్య, భూలక్ష్మి, శ్యాంసుందర్, గోపాల్ రావు, రమేష్ పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్షిప్‌కు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట




మండల పరిధిలో అమీనా బాద్ మోడల్ స్కూల్ పాఠశాలల చదువుతున్న ఎం అఖిల, కె శ్రీవర్షలు రాష్ట్ర స్థాయి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు మంగళవారం ప్రిన్సిపాల్ ఎస్సి ప్రసన్న లక్ష్మి తెలిపారు. విద్యార్థులు ఎంపిక కావడంతో పాఠశాల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన అఖిల, శ్రీవర్షకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రానున్న కాలంలో మరింత మంది విద్యార్థులు మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అయ్యేవిధంగా శిక్షణ ఇస్తామని అన్నారు. మెరిట్ స్కాలర్షిప్‌కి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

ఉమ్మడి వరంగల్‌లో..
బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ నజర్

పెరిగిన పొలిటికల్ హీట్..
స్థానిక సంస్థలకు రంగం సిద్ధం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



పార్లమెంటు ఎన్నికలు ముగిశాక కాంగ్రెస్ పార్టీ ఉభయ సభల్లో తన బలాన్ని పెంచుకునే ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు ప్రచారం జరుగుతుంది. శాసన మండలిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6గురు ఎమ్మెల్సీలుండడంతో ఇందులో నలుగురు ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మర మైనట్లు సమాచారం. ఇందులో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యను పార్లమెంటు ఎన్నికలకు ముందే తీసుకోవాలన్న ప్రయత్నం జరిగింది. అనంతరం పార్లమెంటు ఎన్నికల అనంతరం ముహురం ఫిక్స్ చేసినట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి వరంగల్‌లో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యతోపాటు సిరికొండ మధుసూదనాచారి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు వున్నారు. వీరిలో నలుగురు ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ పార్టీ దృష్టిసారించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇందులో ఇప్పటికే ఒక ఎమ్మెల్సీ కాంగ్రెస్‌లో చేరడానికి పార్లమెంటు ఎన్నికలకు ముందే సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. త్వరలోనే 'ఆపరేషన్ ఆకర్ష్' పూర్తి చేసే దిశగా కాంగ్రెస్ పావులు కదుపుతుంది. దీంతో ఉమ్మడి వరంగల్‌లో రాజకీయాలు మరింత వేడెక్కాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు ముగిశాక బిఆర్ఎస్‌లో నిస్తేజం ఆవరించింది. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల్లో ఘోర పరాభవం నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో వున్నాయి. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వున్న 6గురు ఎమ్మెల్సీలలో నలుగురు ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీ తనవైపు తిప్పుకొని కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో ఇద్దరు ఎమ్మెల్సీలు పూర్వరంగంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో పనిచేసిన వారే కావడంతో కాంగ్రెస్ పార్టీకి వారిద్దరిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడం సులభమేనన్న భావన వ్యక్తమవుతుంది. ఇందులో సీనియర్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కాంగ్రెస్‌కు టచ్‌లో వున్నట్లు సమాచారం. పార్లమెంటు ఎన్నికలకు ముందే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామసహాయం సురేందర్‌రెడ్డిని, బస్వరాజ్ సారయ్య కలిసి వచ్చినట్లు తెలిసింది. ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిత్వం రామసహాయం సురేందర్‌రెడ్డి కుమారుడికే దక్కడంతో 'బస్వరాజ్' ఈ క్రమంలో వారిని కలిసి రావడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో ముందు నుండి 'బస్వరాజ్' సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి 'రామసహాయం' శిష్యుడిగా ముద్రపడిన విషయం విదితమే. కాంగ్రెస్ పార్టీలో రామసహాయం సురేందర్‌రెడ్డి కీలక పాత్ర పోషిస్తుండడం, ఆయన్ను నేరుగా బస్వరాజ్ సారయ్య కలిసి రావడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖరారైనట్టేనని బిఆర్ఎస్ వర్గాల్లోనూ చర్చ జరిగింది. పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ చతికిలపడడంతో అందులో వున్న ప్రజాప్రతినిధులు పక్కచూపులు చూస్తున్నారు. ఇదే క్రమంలో శాసన మండలిలో తన బలాన్ని పెంచుకోవడానికి కాంగ్రెస్ కసరత్తు నిర్వహిస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బిఆర్ఎస్ ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్పించే కార్యక్రమంలో రామసహాయం సురేందర్‌రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇదిలావుంటే మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య మంచి సంబంధాలున్నాయి. ఈ క్రమంలో 'కడియం', సత్యవతి రాథోడ్‌ను కాంగ్రెస్‌లో చేర్పించే పనిలో వున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఇదిలావుంటే మహబూబాబాద్ జిల్లాకు చెందిన మరో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావుతోనూ 'కడియం' చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో పనిచేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి 'బండా'ను కాంగ్రెస్‌లో చేర్పించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్సీల్లో ఇద్దరు లేదా ముగ్గురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమనే గట్టి ప్రచారం జరుగుతుంది.

స్థానిక సంస్థలకు రంగం సిద్ధం

పార్లమెంటు ఎన్నికలు ముగియడంతో స్థానిక సంస్థలకు రంగం సిద్ధం చేయడంలో భాగంగా ఇతర పార్టీల్లో వున్న బలమైన నేతలను కాంగ్రెస్‌లో కలుపుకొని పార్టీని బలోపేతం చేసుకునే పనిలో ఎమ్మెల్యేలు దృష్టి సారించారు. బిజెపిని టార్గెట్ చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ పావులు కదపడానికి రంగం సిద్ధం చేసింది. ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపిని నిర్వీర్యం చేయడానికి వ్యూహాత్మకంగా పావులు కదపడానికి సమాయత్తమవుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సి వున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను మరింత పటిష్టం చేయడానికి ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నారు. బిఆర్ఎస్‌లో నిర్లిప్తతతో బిజెపి ఓటింగ్ పెంచుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్థానికంగా మరింత బలపడడానికి కీలక నేతలను చేర్చుకునే పనిలో వుంది. ఏదేమైనా శాసనమండలిలో కాంగ్రెస్ బలపడడానికి పావులు కదుపుతుండడంతో ఉమ్మడి వరంగల్‌లో రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారాయి.

సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-వరంగల్

అన్ని శాఖల జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పేర్కొన్నారు. నూతన జిల్లా కలెక్టర్ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన డా. శారదాదేవి మంగళ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం, శాఖల వారిగా సంక్షిప్త సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మాన వతా దకృథంతో సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు, అర్హులకు అందేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అం దరూ అధికారులు సమష్టిగా పనిచేయాల్సిన అవ సరం ఉందన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నూతన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా దేవికి పుష్పగుచ్ఛం, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈ వో రామిరెడ్డి, డిఆర్డి ఓ కౌసల్యాదేవి, ఆర్డీ వోలు, సీదమ్ దత్తు, కష్ణవేణి తదితరులు పాల్గొ న్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కొరకు



మంగళ వారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా దేవి అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. రిజిస్ట్రేషన్ కొరకు ప్రతిపాదనలు సమర్పించుకు న్న ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చూడాలని కలెక్టర్ కమిటీ సభ్యులను సూచించారు.ఈ సందర్భంగా ఐదు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కొరకు ప్రతిపాదనలు సమ ర్పించగా కమిటీ నిషితంగా పరిశీలించి నాలుగు ప్రైవేట్ ఆసుపత్రులను ఆమోదించి, మిగిలిన ఒక ఆసుపత్రి ప్రతిపాదనను తిరస్కరిస్తూ నిబంధనల మేరకు తిరిగి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు డాక్టర్ అజిత్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, స్టాటిస్టికల్ అధికారి విజయలక్ష్మి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఉపాధి హామీ చట్ట ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా సమ్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో వ్యకాస ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ఉపాధి హామీ చట్టం గ్రామంలోని కూలీలకు జీవన ఉపాధి కోసం తీసుకొచ్చిన చట్టం ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రోజు కూలి రూ.300 ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో రూ.100 నుంచి 150 వరకే కూలీలకి డబ్బులు వస్తున్నాయన్నారు. కూలి రేట్లు రోజువారీగా రూ.600 ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రోజంటికి యాంత్రీకరణ పెరిగిపోవడం వల్ల కూలీల పని దినాలు తగ్గిపోతున్నందున వంద రోజుల నుంచి 150రోజులకు పనిదినాలు పెంచాలన్నారు. ఇంతకుముందు వ్యవసాయ కూలీలందరికీ జాబ్‌కార్డులు ఇచ్చారని, పట్టణ ప్రాంతాల్లో ఇటివల ఉపాధి హామీ కూలీ పనులను తీసివేశారని వెంటనే పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి పనులు కల్పించాలన్నారు. జాబ్ కార్డు లేని వారికి కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు.

పని చేసే ప్రదేశంలో ప్రమాదాలు ఎదుర్కొన్న కూలీలకు వెంటనే వైద్యం అందించి ఆదుకునే పరిస్థితులు లేవన్నారు. పని ప్రదేశం లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అక్కడే కూలీలకు ఫోటోలు తీయాలని ఎస్ఎంఎస్ పేరుతో కూలీలను కేంద్ర ప్రభుత్వం వారిలో భయానక వాతావరణాన్ని సృష్టి స్తుందన్నారు. బ్యాంకులో సరైన సమయంలో వేతనం డబ్బులు ఇవ్వకపోగా ఆధార్ కార్డు, పాన్



కార్డు, కేవైసీ పేరుతో కూలీలను నానా ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. వెంటనే ఈ ఇబ్బందుల నుండి కూలీలను రక్షించాలని, కూలీలకు గత ప్రభుత్వంలో పనిముట్లు ఇచ్చారని 2010 నుండి ఇప్పటివరకు కొత్త పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. వెంటనే పనిముట్లు ఇవ్వాలని, సుదూర ప్రాంతాలకు వెళ్లి ఉపాధి పని చేస్తుంటే వారికి ట్రావెల్స్ డబ్బులు ఇవ్వడం లేదని దూరానికి అనుగుణంగా డబ్బులు చెల్లించాలన్నారు.ఉపాధి హామీ కూలీలు పని చేయడానికి సరైన సమయంలో పనులు గుర్తించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని సానుకూలంగా స్పందించి కూలీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బొళ్ళ సాంబయ్య, మొగులోజు శారద, జిల్లా కమిటీ సభ్యులు రుద్రారపు లక్ష్మి ,బస్కే మొగిలి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడిని వెంటనే బదిలీ చేయాలి

దళిత, ప్రజాసంఘాల డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా 20ఏండ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న అధికారిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి, మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి ఈరెల్లి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాగా ఉన్నప్పటి నుండి నేటి వరకు వరంగల్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విధులు నిర్వహిస్తున్న వరంగల్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రభుత్వం ఎందుకు బదిలీ చేయడం లేదో అర్థం కావడం లేదని వారు అన్నారు. ఒకేచోట పదేండ్లు విధులు నిర్వహిస్తున్న



అధికారులను బదిలీ చేయాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఇట్టి నిబంధనలు వరంగల్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి వర్తించదా ? అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తక్షణమే వరంగల్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విధులు నిర్వహిస్తున్న అధికారిని వెంటనే బదిలీ చేయాలని వారు కోరారు. ఇట్టి విషయంపై గ్రీవెన్స్‌సెల్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు.



ప్రతి ఇంటి నుంచి విధిగా చెత్త సేకరించాలి

నగర మేయర్ గుండు సుధారాణి
కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేతో కలిసి సానిటేషన్ నిర్వహణ తీరుపై సమీక్షా

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధిలో ప్రతి గహము నుండి విధిగా చెత్త సేకరణ జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా ప్రధా న కార్యాలయ సమావేశ మందిరంలో సానిటరీ ఇన్స్పెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమి షనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొన్న మేయర్ సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి గహం నుండి తడి పొడిచెత్తను వేరుగా సేకరించాలన్నారు. ఈ ప్రక్రియలో సిబ్బందితో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం అందిస్తే సానిటేషన్ ప్రక్రియ ఆశాజనకంగా కొనసాగుతుందన్నారు. అంతర్గత డ్రైన్ లు శుభ్రంగా లేవని ఫిర్యాదులు వస్తున్నాయని, శానిటేషన్ సంబంధ అంశాలపై ఎస్ఐలు దష్టి సారించాలని, ప్లాస్టిక్ మహమ్మారిని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఓపెన్ ప్లాట్స్‌లో చెత్త చెదారంతో నిండి ఉంటే పెనాల్టీలు విధించాలని లేని పక్షంలో బల్దియా ద్వారా శుభ్రం చేసి వారి నుండి జరిమానా వసూలు చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో శానిటేషన్ అత్యంత ప్రాధాన్యత అంశమని, వ్యాధులు ప్రబలకుండా ఎస్ఐలు బాధ్యతగా విధులు నిర్వహించాలని మేయర్ తెలిపారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ తీసు కునే ప్రాంతంలో సిసిటివి ఫుటేజీ ఉన్న ప్రాంతం ఎంచుకోవాల్సి ఉంటుందన్నారు. అటెండెన్స్ ప్రాంతాలను మాత్రమే ఎస్ఐలు గుర్తించాలని, అక్రమ డంపింగ్ ు తొలగించడానికి ప్రత్యేకంగా 2-3 వాహనాలను కేటాయించాలని, సీఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ప్రతి డివిజన్లో ఫాగింగ్ కొన సాగే విధానంపై సానిటరీ ఇన్స్పెక్టర్లకు అవగాహన ఉండాలని కాంపాక్టర్లు, డంపర్ బిన్‌ల నుండి చెత్తను తొలగించే క్రమంలో జియో టాగ్‌తో కూడిన ఫోటోలను పంపించాలని డిప్యూటీ కమిషనర్లు కూడా క్షేత్రస్థాయిలో సానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజేష్, డి ప్యూటీ కమిషనర్లు కష్ణా రెడ్డి, రవీందర్, ఎలక్ట్రికల్ ఈఈ సంజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, పసునూరి భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నాయక్ కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తండ్రి అమనాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఇస్లావత్ తండ గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, దౌలత్ నగర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు దోనికి కొమురయ్య, డీలర్ ఐలేశ్వర్, చీమల సురేందర్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిషోర్, తిరుపతి



నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ జిల్లా కార్యదర్శి డి తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో అబ్దుల్ హై కి వినతిపత్రం అందజేశారు. హనుమకొండ నగరంలో హంగు ఆర్భాటం లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ పుట్టగొడుగులుగా పుట్టుకొస్తున్న ప్రైవేటు స్కూల్ లపై చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే గల్లి గల్లిన స్కూలు ఏర్పాటు అవుతున్న వాటిని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందకుండానే కిడ్స్ పేర్లతో ప్లే స్కూల్లను ఏర్పాటు చేస్తూ లక్షలాది రూపాయలు ఫీజులను వసూలు చేస్తూ దోచుకుంటున్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి అనుమతి లేని స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు వినతి పత్రం కోరారు.

గాయపడిన గీత కార్మికుడికి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలో జల్లి గ్రామానికి చెందిన మేరుగు సంపత్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలపాలయ్యడు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ రాజు గౌడ్ ను మంగళవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ సంపత్ గౌడ్ కు ఎక్సయిస్ శాఖ, బీసీ. కార్పొరేషన్ నుండి ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయనున్నట్టు తెలిపారు. ఆరు నెలలుగా గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించాలని, కార్పొరేషన్‌కు రూ.500కోట్లు నిధులు కేటాయించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. రాజు గౌడ్‌ను పరామర్శించిన వారిలో మడూరి సోమన్న గౌడ్, జక్కుల మధు గౌడ్, మేరుగు నవీన్ గౌడ్, చలమళ్ల సత్యంగౌడ్, మల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భవాని కుంటతండాలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడీడు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం హెడ్మాస్టర్ రాజయ్య మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. రమాదేవి, వి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జెడ్పీ సీఈవో, ఎంపీడీఓలు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లాకు నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్య శారదా దేవి ని మంగళవారం జెడ్పీ సీఈవో రాంరెడ్డి, ఆయా మండలాల ఎంపీడీఓలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పర్వతగిరి, రాయపర్తి, సంగెం, దుగ్గొండి, గీసుగొండ, నల్లబెల్లి, ఖానాపూర్, వర్ధన్నపేట ఎంపీడీవోలు ఉన్నారు.

రహదారిపై పడిన చెట్ల తొలగింపు

నవతెలంగాణ-సంగెం



మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్ సమీపంలో రహదారిపై మంగళవారం సాయంత్రం గాలివానకు చెట్లు కూలాయి. విషయం తెలుసుకున్న సంగెం పోలీసులు హుటాహుటిన చెట్లు కూలిన ప్రదేశానికి వెళ్లి వాటిని దారికి అడ్డు తొలగిం రవాణా మార్గాన్ని సుగమం చేశారు. సమయానుగుణంగా స్పందించి వారి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. వారు చేసిన పనికి రోడ్డు మార్గాన వెళ్తున్న ప్రజలు ఎస్సై నరేష్ బందం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

నవతెలంగాణ దామెర

నాటిన మొక్కలను సంరక్షించాలని అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాసరావు ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం దామెర మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రామ కార్యదర్శిలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో జరిగిన సమావేశంలో అన్నారు. జులై మాసంలో కేంద్ర బందం పర్యవేక్షణ చేసే అవకాశం ఉండడంతో గ్రామపంచాయతీలలో నాటిన మొక్కలను నీరు అందించి సంరక్షించాలని చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని అన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఉపాధిహామీ జాబ్ కార్డులను సక్రమంగా నిర్వహించాలని జూలై మాసంలో ఆడిట్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి, ఏ పివో నరసింహారావు, ఏపీవో శారద, గ్రామపంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి అనూహ్య స్పందన

నవతెలంగాణ-నయీమ్ నగర్

డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని అమలు చేస్తూ ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు ఒక వేదిక ను ఏర్పాటుచేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కు ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని టిపిసిసి గీతా సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో కొనియాడారు వర్ధన్నపేట నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు, చెరువు కట్టల పూర్తి మరమత్తులు,లైబ్రరీ గ్రామాలలో గుడుంబా అమ్మకాల నిషేధం,గంజాయి సేవించడం/విక్రయించడం రైతులకు సంబంధించిన నకిలీ విత్తనాలను అరికట్టడం గురించి 'డయల్ యువర్ ఎమ్మెల్యే' ద్వారా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు దష్టికి తీసుకు వస్తే,సానుకూలంగా స్పందించి,24 గంటల లోపు ఈ సమస్యలను ఎమ్మెల్యే నాగరాజు సంబంధించిన అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గాలు వేస్తున్నారు.ప్రజలకు రిటర్న్ కాల్ చేసి మరీ చెప్పడం జరుగుతుంది. మీ మీ గ్రామాల్లో,వార్డులో,ఊర్లో ఎటువంటి సమస్యలు ఉన్నాఏమైనా అభివద్ధికి సంబంధించి కావాల్సిన పనులు ఉన్నా 8096107107 నంబర్ కి కాల్ చేసి ఆ సమస్యను తెలపాలని వెంకట రమేష్ గౌడ్ కోరారు.

పోచమ్మ గుడి స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని పోచమ్మ గుడి స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వంగరి సాంబయ్య, వినుకొండ రాజకుమార్ అధికారులను కోరారు. ఈ మేరకు పోచమ్మ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్న ఇంటి యజమానిపై చర్య తీసుకోవాలని మంగళవారం ఎంపీడీవో ఫణి చంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్ లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ గుడి స్థలంలో గత రెండు నెలల నుండి ఆక్రమించి అక్రమ నిర్మాణం చేస్తున్నారని, పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో అడుగగా పట్టించుకోకపోవడంతో అక్రమ నిర్మాణం కూల్చివేయాలని అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. గుడి స్థలాన్ని వదిలిపెట్టి నిర్మాణాన్ని కొనసాగించాలని తెలిపారు. గ్రామపంచాయతీ నుండి ఇంటి పర్మిషన్ లేకుండా నిర్మాణం చేపడుతున్న వారిపై చర్య తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాసాని వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, రాజు, సదాశివుడు, ఆడెపు అశోక్ పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

నవతెలంగాణ-సుబేదారి



లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట ప్రకారం నేరమని,వాటి పై ప్రజలకు అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన పి.సి., పి. ఎన్‌డిటి చట్టం లింగ నిర్ధారణ నిరోధక చట్టం జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని అన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠినంగా శిక్షించబడతారని అన్నారు. గ్రామ స్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలు ,అంగన్వాడీ కార్యకర్త లు గర్భిణీ స్త్రీలకు లింగ వివక్షత పై అవగాహనతో పాటు వారిపై నిఘా ఉంచాలని చెప్పారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో లింగ నిష్పత్తిని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలు నమోదు చేయించుకున్నప్పటి నుంచి వారిని అనుసరించాలని అన్నారు. ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన పోస్టర్లను, బ్యానర్లను ఆవిష్కరించారు. 1నుంచి 19వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ మాత్రలను వేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఏసిపి దేవేందర్‌రెడ్డి. డిడబ్ల్యుఓ మధురిమ, జిల్లా కోర్టుల ముఖ్యపాలనాధికారి శోభారాణి, మారి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆర్ కష్ణమూర్తి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి యాకూబ్ పాషా ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూముల వద్ద ప్రమాదాలకు భూయజమానులదే బాధ్యత

కాజీపేట ఏసీపీ తిరుమల్

నవతెలంగాణ-హసన్‌పర్తి



రహదారుల పక్కన గల వ్యవసాయ భూముల వద్ద జరిగే రోడ్డు ప్రమాదాలకు భూయజమానులదే బాధ్యత అని కాజీపేట ఏసీపీ తిరుమల్ హెచ్చరించారు. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని గంటూర్‌పల్లి, పెంబర్తి గ్రామాలలో రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావులను ఇన్‌స్పెక్టర్ జవ్వాజీ సురేష్‌తో కలిసి పరిశీలించి భూయజమానులతో మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామానికి సంబందించిన రహదారికి ఇరువైపుల ఉన్న వ్యవసాయ బావులు, కుంటలు ఉండడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలకు కారణమై ఎంతో మంది తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావులు, కుంటలు కలిగి ఉన్న భూయజమానులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాటి చుట్ట ప్రహరి ఏర్పాటు చేయడం కాని, నిరుపయోగంగా ఉన్న వ్యవసాయ బావులను పూడ్చివేయాలని సూచించారు. లేనిపక్షంలో రోడ్డు ప్రమాదాలకు భూయజమానులను బాధ్యులను చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం గంటూర్‌పల్లి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉందని సంబందిత యజమాని ఆ బావికి రక్షణ ఏర్పాట్లు చేయడం కానీ పూడ్చివేయడం కానీ చేయాలని భూయజమానికి సూచించారు. గంటూర్‌పల్లి గ్రామంలో ఉన్నటువంటి వ్యవసాయ బావులు మండలంలో ఎక్కడ ఉన్న వాటికి రక్షణ ఏర్పాట్లు చేయడం కానీ, పూడ్చడం కానీ చేయాలని లేకుంటా ఆ వ్యవసాయ బావుల వద్ద ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలను కోల్పోతే భూయజమానులనే బాధ్యులను చేసి చట్ట పరంగా చర్యలు తప్పవని ఏసీపీ తిరుమల్ హెచ్చరించారు. రహదారి పక్కనే ప్రమాదకరంగా ఎక్కడైన వ్యవసాయ బావులు ఉంటే ప్రజలు పోలీసు వారి దృష్టికి తీసుకువస్తే సంబందిత భూయజమానులను పిలిచి నివారణ చర్యలు చేపడతామని చెప్పారు. ఈ ప్రమాదాలు జరగకుండా పూర్తి బాధ్యత భూయజమానులపై ఉంటుందని ఇందుకు పూర్తి బాధ్యత కూడా భూయజమానులదేనని తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ వెంట ఎస్సైలు ఎం.సురేష్, అశోక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

యువ పారిశ్రామిక వేత్తల రూపకల్పనలో ఎఫ్‌డీపీ పాత్ర కీలకం

ఎస్ఆర్ఎంయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రామక్రిష్ణన్

నవతెలంగాణ-హసన్‌పర్తి



యువ పారిశ్రామిక వేత్తల రూపకల్పనలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పాత్ర అత్యంత కీలకమని విజయవాడ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఈసీఈ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రామక్రిష్ణన్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెమినార్ హాలులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ మూడు వారాల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మంగళవారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థిని గొప్ప పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దడమే ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జూన్ 18వ తేదీ నుంచి జూలై 8వ తేదీ వరకు మూడు వారాల పాటు వివిద నైపుణ్యాల శిక్షణ మెలకువలపై వివిద రంగాల నిష్ణాతులైన వారిచే నిర్వహించబడుతుందన్నారు. కిట్స్ కళాశాల యాజమాన్యం అత్యాధునిక సాంకేతిక నిపుణుల శిక్షణ నిర్వహణకు ఇండస్ట్రీ నీడెడ్ ఫ్యాకల్టీని సమాయత్తం చేయడమే ఎఫ్‌డిపి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తద్వార విద్యార్థులకు ఉద్యోగ సముపార్జన సులభతరమవుతుందన్నారు. అంతే కాకుండా విద్యార్థులు సార్ట్-అప్ లతో కూడిన యువ పారిశ్రామికవేత్తలుగా తయారు చేయవచ్చన్నారు. నూతన సాంకేతిక ఒరవడిని సష్టించే మెళకువలను పాటించడంలో విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, కిట్స్ చైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వి.సతీష్‌కుమార్ అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ డీన్ అకడమిక్స్, ప్రొఫెసర్ కె.వేణుమాధవ్, వివిద విభాగాల డీన్లు, విభాగాధిపతులు ప్రొఫెసర్ కె.శివాని, ప్రొఫెసర్ పి.నిరంజన్ రెడ్డి, ప్రొఫెసర్ ఎస్.నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రొఫెసర్ వి.శంకర్, ప్రొఫెసర్ టి.సెంథిల్ మురుగన్, ప్రొఫెసర్ పి.శ్రీకాంత్, ప్రొఫెసర్ రాజేందర్, ప్రొఫెసర్ ఎం.అండాల్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, కెమిస్ట్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారితో పాటు150 మందికి పైగా ఇంజనీరింగ్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరానికి మోసపోయిన యువకుడు

రుణాల పేరుతో యువకులకు గాలం

రూ.57వేల చెల్లింపు

సైబర్ పోర్టల్‌లో వివరాలను నమోదు

నవతెలంగాణ-శాయంపేట

ఫేస్‌బుక్‌లో ధని పేరిట రుణాల యాప్‌పై క్లిక్ చేసిన యువకుడికి రుణం మంజూరు చేస్తామని ప్రాసెసింగ్ పేరుతో రూ.57,000 ఫోన్ పే చేయించుకొని, రుణ మంజూరుకి ఇంకా ప్రాసెసింగ్ ఫీజు కావాలని డబ్బులు అడుగుతుండడంతో మోసపోయిన యువకుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించినట్లు ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని వసంతపూర్ గ్రామానికి చెందిన ఆకునూరు కోటి సోమవారం తన స్మార్ట్ ఫోన్లో ఫేస్బుక్ ఓపెన్ చేసి చూస్తుండగా, దని లోన్ యాప్ గురించి వివరాలు ఉండడంతో, కాల్ అనే ఆప్షన్ మీద కోటి క్లిక్ చేయడంతో సదరు యాప్ వాళ్లకు కాల్ కనెక్ట్ అయినట్లు తెలిపారు. లోన్ ప్రాసెసింగ్ కావాలంటే ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని సోమవారం నుండి మంగళవారం వరకు పలుమార్లు అతని వద్ద నుండి 57 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా కట్టించుకున్నారు. అయినప్పటికీ లోన్ శాంక్షన్ చేయకుండా ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలంటూ డబ్బులు అడుగుతుండడంతో తాను మోసపోయానని గ్రహించిన కోటి శాయంపేట పోలీస్ స్టేషన్లో జరిగిన విషయాన్ని తెలియజేశారు. పోలీసులు సైబర్ మోసాన్ని అతనికి వివరించి 1930కి కాల్ చేసి మోసానికి సంబంధించిన వివరాలను సైబర్ పోర్టల్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఫేస్బుక్లో, ఇన్స్టాగ్రామ్ లో, ఏ విధమైన సోషల్ మీడియా అకౌంట్లో, ఏవైనా నెంబర్స్ ఇచ్చి డబ్బులు ఆశ చూపి మిమ్మల్ని డబ్బులు పంపించమంటే ఎవ్వరు పంపించకూడదని తెలిపారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేసి మోసానికి సంబంధించిన వివరాలను జరిగిన గంటలోపే సైబర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేస్తే మీ అకౌంట్ నుండి వేరే అకౌంట్‌కు పోయిన డబ్బులు వెంటనే హెూల్డ్ కావడం జరుగుతుందన్నారు. ఆ డబ్బులను కోర్టు ద్వారా బాధితులకు చెల్లించే అవకాశం ఉంటుందని, మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా మొబైల్ ఫోను వాడుకోవాలని ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు.

సఖి అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



సఖి కార్యక్రమం మండలంలోని కేశవాపూర్ గ్రామంలో మంగళవారం జరిగింది. సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు, అందించిన సేవలను తెలియజేయుటకు, సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ హరిత, పాల్గొని, సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించడం జరిగింది. ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. కౌన్సిలింగ్ సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి న్యాయ సహాయం, ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ, చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది.సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ, గహ హింస, లైంగిక వేధింపులు, పనిచేసేచోట వేధింపులు, అత్యాచారాలు, ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది. సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని అన్నారు. సమస్య ఉన్నప్పుడు 181 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని, అదేవిధంగ 08702452112 అనే నెంబర్ కి కాల్ చేయడం ద్వారా సహాయం బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుందని చెప్పారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ పి. ప్రావీణ్య ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్క, నోట్ బుక్స్ అందచేసి శుభాకాంక్షలు తెలియచేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు జిల్లా అభివద్ధి కొరకు పని చేయాలని, అభివద్ధిలో రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా అభివద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని మీ మార్గదర్శకత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తామని అభివద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్, మోయిజ్ ,లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, సలీం, సురేష్, రాజేష్ ఖన్నా, రాంప్రసాద్, రాజమణి, భగవాన్ రెడ్డి అనుప్ ,ప్రణయ్, పథ్వి, శ్రీనివాస్ ,శ్రీధర్, సుధాకర్ మిస్రా, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్ పి ప్రావీణ్యను టీజీఓ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసారు.మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ గా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్య శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, అన్వర్‌హుస్సేన్, డాక్టర్ మహేష్ కుమార్, రాజేష్‌కుమార్‌గౌడ్, ఆస్నాల శ్రీనివాస్, నాగ నారాయణ, రమేష్‌కుమార్‌రెడ్డి, రఘుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

నయీమ్‌నగర్ : హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి.ప్రావీణ్యను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గం కలిసి శాలువాతో సన్మానించి, బ్లాంకెట్స్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి వివరించి రెడ్‌క్రాస్ సొసైటీ సందర్శించడానికి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు వేణు గోపాల్, డాక్టర్ శేషుమాదవ్, శ్రీనివాస్ రావు, చెన్నమనేని జయశ్రీ, రమణారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీత దేశినికి సీఆర్‌పీఎఫ్ సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

భీమారం సీఆర్పీఎఫ్ 54 బాటాలియన్‌లో మంగళవారం కమాండెంట్ మోహన్ ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీత దేశిని లక్ష్మి నారాయణకు సన్మాన కార్యక్రమం జరిగింది. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు రక్తదాన శిబిరాలు నిర్వహించి రెడ్ క్రాస్‌కు రక్తాన్ని అందించినందుకుగాను రాష్ట్ర గవర్నర్ సీపీ.రాధాకష్ణన్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ప్రజా చైతన్య సేవా అవార్డును అందించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మోహన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం తన వంతుగా బహువిధ సేవలు అందిస్తూ లక్ష్మినారాయణ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్లు కే.సుమ, తులసి, దుర్గామాత దేవాలయ అభివద్ధి కమిటీ ప్రతినిధులు లలిత్ అగర్వాల్, హిమ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రయాణంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాదితుడికి హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ మంగళవారం సెల్‌ఫోన్ అప్పగించారు. ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కోరె భిక్షపతి ఐదు రోజుల క్రితం హన్మకొండ నుంచి ఎల్కతుర్తికి ఆటోలో వెళ్తుండగా హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌పరిధిలో తన విలువైన సెల్‌ఫోన్‌ను జారవిడుచుకున్నాడు. సెల్‌ఫోన్ పోయిన వెంటనే కొద్ది సేపటికి ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో బాదితుడు ఆందోళనకు గురయ్యాడు. అనంతరం బాదితుడు హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇన్‌స్పెక్టర్ జవ్వాజీ సురేష్ ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతికుమార్ అప్రమత్తమై దర్యాప్తును వేగవంతం చేసారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సేకరించారు. మంగళవారం సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాదితుడు కోరె భిక్షపతిని పోలీసు స్టేషన్‌కు పిలిపించి క్రైం కానిస్టేబుల్ చేతుల మీదుగా సెల్‌ఫోన్ అందజేశారు. సెల్‌ఫోన్ బాదితుడికి అప్పగించడంలో ప్రతిభకనబర్చిన కానిస్టేబుల్ క్రాంతికుమార్ ఇన్‌స్పెక్టర్ సురేష్ అభినందించారు.

మంతెన యమునకు ఫోన్ అప్పగింత

హసన్‌పర్తికి చెందిన మంతెన యమున ఫోన్ పోగొట్టుకొని హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ ఆదేశాల మేరకు క్రైం కానిస్టేబుల్ క్రాంతి కుమార్, సోమన్నలు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌పోన్‌ను కనుగొని బాదితురాలికి అప్ప గించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సురేష్‌కు క్రైం కాని స్టేబుల్ క్రాంతి కుమార్‌లకు బాదితురాలు యమున కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
3
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

భారీగా గుట్కా ప్యాకెట్ల పట్టివేత

సుమారు రెండు లక్షల విలువగల గుట్కాలు స్వాధీనం

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలో పోలీసుల దాడుల్లో భారీగా గుట్కాలు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు పట్టణంలో పాలకేంద్రం, బస్టాండ్ సెంటర్లో పలు దుకాణాలను తనిఖీ చేశాము అన్నారు. బస్టాండ్ సెంటర్ వద్ద జి నిరంజన్ ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత గుట్కాలు సుమారు రెండు లక్షల విలువ చేసేవి స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. ఈ గుట్కాలను ఫుడ్ ఆఫీసర్కు అందజేస్తామని తెలిపారు. తదుపరి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ రాంజీ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

వయోవృద్ధుల ర్యాలీని విజయవంతం చేయండి

సీనియర్ సిటిజెన్ల డివిజన్ అధ్యక్షుడు వంగపల్లి రాజలింగం

నవ తెలంగాణ-తొర్రూరు

సీనియర్ సిటిజెన్ల సమస్యల పరిష్కారం, ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా బుధవారం తొర్రూరు కేంద్రంగా నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని సీనియర్ సిటిజన్స్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు వంగపల్లి రాజలింగం అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం సందర్భంగా ఉదయం 9.30 గంటలకు తొర్రూర్ బస్సు స్టేషన్ నుండి ర్యాలీ గా ఆర్. డీ. ఓ కార్యాలయం వరకు వెళ్లి ఆర్డీఓకి వినతి పత్రం అందజేస్తామన్నారు. అనంతరం స్థానిక కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సభ్యులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉల్లి విశ్వనాధచారీ, కోశాధికారి ఎండీ యాకుబ్, ఉపేందర్, నరసయ్య, కోటయ్య, సోమారెడ్డి, వెంకట్ రెడ్డి, వీరభద్రం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య మిత్రులు మంత్రి సీతక్కకు వినతి

నవ తెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రానికి విచ్చేసిన మంత్రి డాక్టర్ సీతక్కకు సోమవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా ఆరోగ్యశ్రీ ఆరోగ్య మిత్రుల జిల్లా అధ్యక్షులు రాసాల శ్రీనివాస్ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆరోగ్య శ్రీ లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రులు చాలి చాలనీ వేతనాలతో జీవనం వెల్లడిస్తున్నామని. ఆరోగ్య మిత్రులకు డాటా ప్రోస్టింగ్ ఆఫీసర్లగా క్యాడర్ పెంచుతూ, కనీస వేతనం 35 వేల తో పాటు టిఏడిఏలు కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గత 16 సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించిన నిర్వహించిన ఆరోగ్య మిత్రులను మళ్లీ తిరిగి పీహెచ్సీలలోనే నియమించాలని, విధి నిర్వహణలో ఎవరైనా మతి చెందితే ఉద్యోగి 50 లక్షల ప్రభుత్వం ఎక్స్గ్రేషియా అందించాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కషి చేస్తానని అన్నారు.

వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వద్ధురాలు మృ చెందింది. ఈ ఘటన మండలంలోని కోమటిపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన మంగమ్మ (80) అనే వద్ధురాలు గ్రామ శివారులో గల వ్యవసాయ బావిలో మృతి చెందింది. గత మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన వద్ధురాలు మంగళవారం బావిలో శవమై తేలింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీధర్ తెలిపారు.

కార్మిక ద్రోహానికి పాల్పడిన రాంసింగ్ బహిష్కరణ

టైల్స్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మరికుర్తి ఏసు

నవతెలంగాణ-బయ్యారం

పెంకు కార్మికుల హక్కులు, సౌకర్యాలు, వేతనాల కోసం అమరుడు ముక్తార్ పాష స్థాపించిన టైల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు, మెరుగైన వేతనాలను సాధించిపెట్టిందని, కార్మికులకు వేగుచుక్కగా పనిచేస్తుందని, కార్మిక వర్గానికి నిజాయితీగా సేవ చేయడం వల్లే తెలంగాణలోని మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని నూజివీడు, జగ్గంపేటలకు విస్తరించిందని టైల్స్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మరికుర్తి ఏసు తెలిపారు. మంగళవారం మండలంలోని సునీల్, వాసవి, వాసవి డెకరేటివ్, మాత వైష్ణవి, సాంబశివ టైల్స్ లలో జరిగిన జనరల్ బాడీలలో ఆయన ప్రసంగించారు. కార్మిక ప్రయోజనాలకు విస్మరించి, వారికి ద్రోహం చేసి యజమానులతో లాలూచీ పడినందుకే తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న బి.రాంసింగ్ ను సంస్థ నుండి బహిష్కరిస్తున్నట్లు జాతీయ ఫెడరేషన్ ఆమోదిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కార్మిక ద్రోహులు ఎంతటి వారైనా ఐఎఫ్.టియు సహించదని ఆయన తెలిపారు. 35 ఏళ్ల క్రితం అమరుడు ముక్తార్ పాష పెంకు పరిశ్రమలలో యూనియన్ స్థాపించాడని ఐఎఫ్టియు క్రమశిక్షణకు లోబడి కార్మిక వర్గ పక్షపాతిగా యూనియన్ నిలబెట్టాడని ఆయన గుర్తు చేశారు. ఈ జనరల్ బాడీలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామయ్య, యూనియన్ కార్యదర్శి ఏపూరి వీరభద్రం, ఐఎఫ్.టియు రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, నాయకులు నాగేశ్వరరావు, శేషు, శ్రీనివాస్, సోమిరెడ్డి, ఏసుబాబు, రాజు, సూరిబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవవతెలంగాణ-వెంకటాపురం

వర్షాకాలంలో గోదావరి వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని మండల పరిధిలోని టేకులబోరు గ్రామస్థులకు ఎస్సై కె.తిరుపతిరావు మంగళవారం పలు సూచనలు చేశారు. గోదావరి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలన్నారు. వరదల సమయంలో అధికారులు ఏర్పాటు చేసిన పునరవాస కేంద్రంలో ఉండాలన్నారు. ఆకస్మాత్తుగా వరదలు వచ్చినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై గ్రామస్థులకు అవగాహన కల్పించరి.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్‌శర్మను జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.అనంతరం జిల్లాకు సంబంధించిన వివిధ అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు.

ఫోన్ చేసి సమస్యలు తెలపండి

భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలోని ప్రజలు ఫోన్ చేసి సమస్యలు తెలపాలని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ జి. లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...నేడు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భూపాలపల్లి పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాల ప్రజలకు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు విద్యార్థులు సెల్ :9959226707 నెంబర్‌కు డయల్ చేసి అమూల్యమైన సలహాలు, సూచనలు అందించి ఆర్టీసీ అభివద్ధికి తోడ్పడాలని కోరారు.

ఘనంగా వంగపల్లి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణికుంట్ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అక్షర స్వచ్ఛంద సేవా సమితి వద్ధాశ్రమంలో వద్ధులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాట్లాడారు. కార్యక్రమంలో భూపాలపల్లి సోషల్ మీడియా ఇంచార్జి శీలపాక నరేష్, జిల్లా సీనియర్ నాయకులు బచ్చల చిరంజీవి, మండల నాయకులు వైకుంఠం,డేవిడ్,శంకర్, రాజకుమార్, రాకేష్, శివ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బతుకు వేటలో నలిగిన గిరిజన కుటుంబం

- పొట్టకూటికి వెళ్తే కన్న కూతురు దూరం
- చిన్నారిని కడతేర్చిన దుర్మార్గులు
- ఆర్థికంగా, మానసికంగా చితికిన బతుకులు
- వలస కుటుంబానికి దు:ఖమే గమ్యమైంది..!
- అప్పు తీరేదెలా..

కడుపుకోత బెంగ తీర్చేదెవరు?

- లక్ష్మా తండ బాధిత కుటుంబ విషాద గాథ

నవతెలంగాణ-మరిపెడ

అది ఓ సాధారణ సన్నకారు వ్యవసాయ కుటుంబం. వారిద్దరు వారికి ఇద్దరు ఉన్న దాంట్లో సాగు చేస్తూ, మిగతా వారి వ్యవసాయ క్షేత్రాల్లో కూలీలుగా వెళ్తూ బతుకు జట్కా నడుపుకుంటున్న కుటుంబం. ఇద్దరు పిల్లలు ప్రాథమిక విద్యను అభ్యసించే దశలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆ కుటుంబ పెద్ద అయిన తండ్రి మరణించటంతో ఒక్కసారిగా భారం పెరిగింది. తండ్రి తదనంతరం తన పాలుకు వచ్చిన ఎకరం స్థలం, వారసత్వంగా వచ్చిన ఆస్తితో పాటుగా అప్పుకూడా తోడైంది. పంట సాగు, కూలీ నాలి చేసి దంపతులు సంపాదించిన చిన్నమొత్తం కుటుంబ పోషణ, పిల్లల చదువులకే సరిపోయేది. దీంతో పాటుగా ప్రతి ఏటా పంట దిగుబడి సరిగా రాకపోవటం, పంట పెట్టుబడుల అప్పులు, తండ్రి నుంచి వచ్చిన అప్పులు తీర్చలేక దంపతులు ఆర్థికంగా నలిగిపోయేవారు. ఏలాగైనా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు ఆ దంపతులు వలస బాటను ఎన్నుకున్నారు. అనుకున్నదే తడవుగా అన్ని ఏర్పాట్లు చేసుకుని పట్నం బాట పట్టారు.

-పొట్టకూటికి వెళ్తే కడుపు కోతే మిగిలింది..

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మా తండా గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ నరేష్ శారదా దంపతులు బతుకు దెరువు కోసం హైదరాబాద్ కు వలస బాట పట్టారు. పట్నంలోని మియాపూర్ ప్రాంత సమీపంలోని నడిగడ్డ తండాలోని ఓ అపార్ట్ మెంట్ లో భార్యా భర్తలు రోజు కూలీలుగా పని చూసుకున్నారు. అనంతరం అదే ప్రాంతంలోని ఓ చోట ప్రయివేటు గుడిసె చూసుకుని ఇద్దరు చిన్నారులతో కలిసి జీవనం ప్రారంభించారు. వారం రోజులు సాఫీగా సాగిన వారిని విధి వంచించింది. తమ 12ఏళ్ల కుమార్తె దుకాణానికి



చాక్లెట్ల కోసం వెళ్లి అపహరణకు గురైంది. పాప తిరిగి రాకపోవటంతో ఆ గిరిజన దంపతులు తల్లడిల్లుతూ చుట్టు పక్కల వెతికారు. అనంతరం పరుగుపరుగున మియాపూర్ పోలీసులను ఆశ్రయించారు. కానీ వారికి అక్కడ నిర్లక్ష్యపు సమాధానాలే ఎదురైయ్యాయి. కనీసం బాలిక ఆచూకీ కోసం ఆరా తీయకుండా సీసీ కెమెరాలు లేవంటూ సదరు అధికారి నిర్లక్ష్యంగా బదులిచ్చారు. దీంతో వారు చేసేది లేకు వారి కుటీరానికి తిరిగి వచ్చి కన్నీరు పెట్టుకుంటు ఉండిపోయారు. చివరకు వారు ఊహించని పెను విషాదం వారి కుటుంబంలో జరిగింది. ఏడు రోజుల తర్వాత బాలిక మరణించిన విషయం వారికి అందింది. గాంధీ ఆస్పత్రిలో ఉంచిన ఆ బాలిక మతదేహాన్ని బాలిక వస్త్రాలు, చెవి దిద్దులు చూసి తండ్రి గుర్తించాడు. ముక్కు పచ్చలారని చిన్నారిని ఎత్తుకెళ్లిన ఆగంతకులు బాలికను చంపి సగం కాల్చి చెత్తకుప్పలో పడేశారు. అంతలా ఆ బాలికను వేధించి దారుణంగా చంపారు. ఇది చూసిన తల్లి అక్కడికక్కడే కుప్పకూలిపోయింది.

-గిరిజన సంఘం చొరవతో కదలిన యంత్రాంగం..

నాలుగు డబ్బులు సంపాదించి అప్పులు తీర్చుకు నేందుకు వలస వెళ్లిన వారు కుమార్తె మతితో కుంగిపోయారు. అన్యాయంగా తన కుతూరిని పొట్టన పెట్టుకున్నవారిని పట్టుకుని శిక్షించాలని కోరుతూ పోలీసులను మరో మారు ఆశ్రయించారు. అయితే అప్పుడు కూడా వారికి సరైన భరోసా దొరకలేదు. గిరిజన బాలిక మతిపై ఎవరు స్పందించక పోవటంతో తెలంగాణ గిరిజన సంఘం నేతలు ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. విషయం తెలుసుకున్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధర్మానాయక్ చొరవతో విషయం రాష్ట్ర వ్యాప్తంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ప్రభుత్వం వెంటనే



పోలీసులకు విచారణకు ఆదేశించటం, నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక ఎస్ఐపై చర్యలు తీసుకోవటం జరిగింది. అనంతరం ఆ కుటుంబం తీవ్ర నైరాశ్యంతో మనో వేదనతో స్వగ్రామానికి వచ్చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. రాంచంద్రునాయక్ స్పందించి సదరు శాఖ మంత్రి సీతక్కను కలిసి ఘటన గురించి తెలియ జేయగా స్పందించిన మంత్రి హుటాహుటిన ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి బాధిత కుటుంబాన్ని పరామ ర్శించి భరోసా ఇచ్చారు. అక్కడి నుంచే సదరు ఘటన జరిగిన రంగారెడ్డి కలెక్టర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి రెండు రోజుల్లో కేసు పూర్తి వివరాలు ఆధారాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కుటుంబానికి ఆర్థిక చేయూతనందించారు.

-విధి వంచిత కుటుంబం..

అసలే ఆర్థిక భారం ఆపై కుమార్తె మరణం ఆ కుటుంబాన్ని మరింత అగాధంలోకి నెట్టేసింది. పెరిగిన అప్పులతో పాటుగా నిందితులు దొరక పోవటంతో తల్లి దండ్రుల రోజు రోజుకు మనోవేదనకు గురవుతున్నారు. ముక్కు పచ్చలారని చిన్నారిని ఎవరు పొట్టన పెట్టకున్నారు? ఎందుకు పెట్టుకున్నారు? అన్నది ఇంకా తేలాల్సి ఉంది. మత్తుకు బానిసైన మూకలు చేసిన పనా? లేక తల్లి దండ్రుల మీద కోపంతో ఎవరైనా చేసిన పనా.. బాలికది సాధారణ మరణమా? హత్యాచారం జరిగిందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏదీ నిర్ధారణకు రాకపోవటంతో కనీసం ఆ కుటుంబం మరింత బాధ పడుతోంది. పరిహారం ఏ చట్ట ప్రకారం అందుతుంది.. కుటుంబానికి ఎలాంటి భరోసా కల్పిస్తారన్నది ఎప్పటికి తేలుతుందో అని వారు మదనపడుతున్నారు. బతుకు దెరువు కోసం వలస వెళ్లిన ఆ కుటుంబం విధి ఆడిన ఆటకు చితికి పోయింది.



-అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు..

తండాలో అప్పుల పాలై కుటుంబ పోషణ భారమై పట్నానికి నెల రోజుల క్రితం కుటుంబంతో సహా వలస వెళ్లాను. పాఠశాలలు తెరవగానే పిల్లలను పంపించి మళ్లీ పనికి వద్దామని అనుకున్నా. ఇంతలో ఇంత ఘోరం జరిగింది. ముక్కు పచ్చలారని నా బిడ్డను అకారణంగా పొట్టన పెట్టుకున్నారు. ప్రాణంతో వదిలేసినా బాగుండేది. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలి.

- బానోత్ నరేష్ శారదా, బాలిక తల్లిదండ్రులు

-దోషులను కఠినంగా శిక్షించాలి..



పోలీస్ స్టేషన్ కు ఘటన జరిగిన రోజే సమాచారం ఇవ్వగా స్థానికంగా సీసీలు లేవా పిల్లను జాగ్రత్తగా చూసుకోవాలి.. మీ నిర్లక్ష్యం వల్లే పిల్లలు పో యారంటూ బాధితులను పోలీసులు పట్టించు కోలేదు. ఆ సమయంలోనే స్పందించి ఉంటే పాప కనీసం బతికి అవకాశం ఉండేది. చిన్నారిని బలి తీసుకున్న నిందితులను త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వం వారి కుటుంబానికి భవిష్యత్ పై అన్ని విధాలా భరోసా కల్పించాలి.

- భూక్య హరినాయక్, గిరిజన సంఘం

నామినేటడ్ పదవులలో అవకాశం కల్పించాలని వినతి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న వివిధ రకాలైన నామినేటడ్ పదవులలో తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు మంగళవారం మానుకోట ఎంపి పోరిక బలరాం నాయక్ కు దరఖాస్తు చేశారు.1996 నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరినప్పటి నుండి వివిధ స్థాయిలలో కాంగ్రెస్ పార్టీ లో బాధ్యతలు నిర్వహిస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నానని తెలిపారు.మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో, ఇటివల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు అధిక మెజార్టీ తీసుకురావడం లో మండల నాయకత్వం కలిసి ఎంతో కషి చేశానని తెలిపారు.గత 28ఏండ్ల నుంచి పార్టీ లో క్రియాశీలకంగా పని చేస్తూ గత బీఆర్ఎస్ పాలనలో ఎన్నో ఒత్తిడులు,నిర్బంధాలు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని బాధ్యతతో పని చేస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి



చేస్తున్న సేవలను సియం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దష్టి కి తీసుక వెళ్లి రాష్ట్ర స్థాయి నామినేటడ్ పదవీ ఇప్పించేందుకు కషి చేయాలని ఎంపీ బలరాంనాయక్‌ను కోరారు.

ప్రయివేటు పాఠశాలల్లో అధిక వసూళ్లని నియంత్రించాలి

విద్యార్థి సంఘాలు డిమాండ్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్‌లోని ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నిరుద్యోగ జెఏసి రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్,తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ అన్నారు. తొర్రుర్ డివిజన్ కేంద్రం లో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశం లో వారు మాట్లాడుతూవిద్యను వ్యాపారంగా మలుచుకొని కొన్ని ప్రయివేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజు భారాన్ని మోపుతూ, పాఠ్యపుస్తకాలు,టై, బెల్టుల పేరుతో వేలాది రూపాయల దండుకుంటున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు తక్షణమే అధిక ఫీజు వసూళ్ల ను నియంత్రించాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో



ఆయా పాఠశాలల ముందు ధర్నాకార్యక్రమంలు నిర్వహిస్తాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘము నాయకులు శ్రీనివాస్, ప్రావీన, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావాలంటీర్ల నియమించాలి

టీవీవీఎస్ రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్

నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు విద్యానదించడంలో ఇబ్బంది కలుగుతుందని విద్యావాలెంటైర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్ అన్నారు మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు సబ్జెక్టుల వారిగ,ఉపాధ్యాయులు లేనిపాఠశాలల్లో దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా 8వేల మంది విద్యావాలెంటైర్లని పాఠశాలల్లో నియమించి, ప్రభుత్వ పాటశాలలను నడిపిస్తే గత ప్రభుత్వం విద్యావలెంటైర్ వ్యవస్థను ఇవ్వకపోవడంతో విద్యార్థులు చాలా ఆర్థికంగా నష్టపోయి ఇబ్బంది పడ్డారని అన్నారు,మహబూబాబాద్ జిల్లాలో దాదాపుగా రెండు వందలకు పై చిలుకు విద్యావలెంటైర్ లు ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించి విద్యార్థులకీ సేవలు అందించారనీ తెలియజేసారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరంలో జూన్ నుండే ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలలో జూన్ 12 నుండే



విద్యావలెంటైర్లను నియామిస్తామని తెలియజేశారని అన్నారు. ఇకనైనా విద్యావలెంటైర్ లను నియమించి ప్రభుత్వా పాఠశాలల బలోపేతం చేయాలని కోరారు,నిరుద్యోగులు బిఈడి, డీఈడి, విద్యార్థులు అనేకమంది ఉన్నారని వారికి కూడా ఉపాధి కల్పించినట్లు ఉంటుందని తెలియజేసారు. సమావేశం లో ఏనుగంటి వెంకన్న,బి వెంకన్నరమేష్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించిన సీతక్క

నవతెలంగాణ-మంగపేట

మా ప్రయాణ వెతలను తెలుసుకుని అడగగానే బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని మండలంలోని నరసింహసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు సీతక్కకు కత్తతలు తెలిపారు. మండలంలోని నరసింహసగర్ గ్రామం నుండి ఏటురునాగారం వరకు పల్లె వెలుగు సర్వీస్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షుడు తాటినేని హరికష్ణ మాట్లాడారు. బస్సు సౌకర్యం లేక సంవత్సరాలుగా తాము పడుతున్న బాధాలను సీతక్క దష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించిన ఆమె ఒక్క రోజు వ్యవధిలోనే తమ గ్రామానికి బస్సు సర్వీసు ను ఏర్పాటు చేసిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలు తెలుసుకుని తీర్చే మనసున్న సీతక్కకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని బస్సు వారి గ్రామానికి వచ్చిన సందర్భంగా కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాక ఉపాధ్యాక్షుడు గాదే శ్రావణ్,మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, జిల్లా బిసి సెల్ ప్రధానకార్యదర్శి కాటబొయిన నర్సింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లోకు సత్యం, గూడూరు రామ్మూర్తి, అన్నల వెంకన్న, శేషగిరి, నర్సింహారావు, గుడురి రవి, బుచ్చి రాములు, దోమల నరేందర్, కుంటా శంకర్ తదితరులు పాల్గొన్నారు.



వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


జిల్లా యంత్రాంగానికి ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాజెక్ట్ నగర్ వరద ముంపు గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగు వరద ప్రవాహ ఉధతి పెరిగే సమయంలో గహాలను విడిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేస్తామని ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉండే గ్రామాలు జాగ్రత్తగా ఉండాలని స్థానిక అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వరదల కారణంగా జరిగిన ప్రమాదాన్ని వరద ఉధతి తీరును స్థానిక గ్రామస్తులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ముంపుకు గురైన గ్రామస్తులు తమకు నూతన గహాలను నిర్మించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరగా వాటిపై అన్ని విధాలుగా అధికారులతో కూలంకషంగా చర్చించి తమ నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సరిగా కలెక్టర్ తమ గ్రామానికి రావడంతో ప్రాజెక్ట్ నగర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట తహసిల్దార్ సుజన్ కుమార్, ఎంపీడీవో జవహర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి , స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్నులు,పెన్సిళ్లు,నోట్ బుక్కులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం వెన్నపురెడ్డి రాంరెడ్డి, రమాదేవి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్కులు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, పండ్లు పంపిణీ చేసినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయక్ తెలిపారు. ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని వారికి పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు మరియు సిబ్బంది తరపున వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా ఎవరైన తమ పుట్టిన రోజు కాని పెళ్లిరోజు సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంగపేట నూతన్ ఎస్సైగా టీవీఆర్ సూరి

నవతెలంగాణ-మంగపేట

మంగపేట నూతన ఎస్సైగా టీవీఆర్ సూరి మంగళవారం భాధ్య తలు చేపట్టారు. మంగపేట ఎస్సైగా పనిచేస్తున్న గోదరి రవికుమార్ ఇటీవల బదిలీ పై వెళ్లడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న టవీఆర్ సూరిని మంగపేటకు బదిలీ చేశారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం సూరి మంగళవారం మంగపేట ఎస్సైగా విధుల్లో చేరారు. పోలీసు సిబ్బంది ఎస్సై సూరికి పుష్ప గుచ్ఛలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మొగుళ్లపల్లి



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, ఆశలకి వైద్య సిబ్బందికి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలో సుమారు 5470 పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. ఆ రోజు అన్ని ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడి సెంటర్లు, ప్రైవేట్ స్కూళ్లలో ఇతర సంస్థలో 1 నుండి 19ఏండ్ల వయస్సుఉన్నవారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని తెలిపారు. పిల్లలకి పరిసరాల పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్ గురించి తెలియజేయాలని మలమూత్రాలు విసర్జించిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కునేలా అవగాహన కలిగించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సంధ్య, సరళ, యాస్మిని, వాణి పాల్గొన్నారు.

గుత్తి గూడెంలో మలేరియా టెస్ట్ ఫీవర్ సర్వే

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని జారుడుబండ, మామిడి తోట, కన్నయ్య గూడెం గుత్తి కోయ గుంపులలో మంగళవారం ఎంఎంటి మాస్ మలేరియా టెస్ట్ ఫీవర్ సర్వే నిర్వహించినట్లు డాక్టర్ చంద్రకాంత్ తెలిపారు. డిఎంహెచ్వో ఆదేశాల మేరకు మలేరియా టెస్ట్ ఫీవర్ సర్వే క్యాంపు ను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ గుత్తి కోయగూడాలలో 62 కుటుంబాలతో 300 మంది నివాసం చేస్తున్నారని మలేరియా రక్త నమూనాలు 2002 చేయడం జరిగిందని గూడెంలో ఏ ఒక్కరికి మలేరియా పాజిటివ్ రాలేదని అన్నారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ వచ్చే వర్షాకాలంలో శుభ్రంగా ఉండాలని చుట్టుప్రక్కల పిల్లలకు గోరువెచ్చని వాటర్ త్రాగించాలని దోమతెరలు వాడుకోవాలని సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భూపాల్ రెడ్డి ఎస్ యు ఓ,హెల్త్ అసిస్టెంట్ జంపయ్య ,కష్టయ్య శ్రీనివాస్, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యా రంగాల అభివృద్ధి ప్రభుత్వం కృషి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనాయణరావు

రూ.కోటి 35లక్షలతో నిర్మించిన భవనం ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి మౌలిక వసతుల కోసం అనేక నిధులు వెచ్చించి విద్యారంగాలను అభివృద్ధిపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్ మండల కేంద్రంలో రూ.135 లక్షలతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ పాఠశాల భవనం, అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. మొదటిసారిగా ఎమ్మెల్యే తమ పాఠశాలకు వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థినీలు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జీఎస్సార్‌కు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పలు తరగతి గదులను ప్రిన్సిపాల్, అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల విద్యార్థినీలు ఆడుకునేందుకు ఆట స్థలం లేదని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే గండ్ర సానుకూలంగా స్పందించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, పలువురు విద్యార్థినీలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దబడేది పాఠశాలలోనే అని అన్నారు. విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యాలయాల కోసం 700 కోట్ల రూపాయలు నిధులను విడుదల చేసిందని అన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, సుమలత సిబ్బంది, మండల అధికారులు, కాంగ్రెస్ నేతలు, గూట్ల తిరుపతి, దొడ్డి కిష్టయ్య, మూలశంకర్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, ముకిరాల మధువంశీకృష్ణ, కాంట్రాక్టర్ మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం పూర్ణచందర్రావు, కోఆప్షన్ మెంబర్ ఎండీ రాజమహ్మద్, ఎంపీటీసీలు దబ్బెట అనిల్, కట్కూరి పద్మా నరేందర్, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, చిలుకల రాజకొమురు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల వాల్ పోస్టర్లు ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ ఉమ్మడి మండలం పలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలో పంకెనా, పలిమెల, సర్వాయి పేట, బురుగు గూడెం,నీలంపల్లి ముకునూర్ గ్రామాలలోని ప్రధాన కూడళ్లలలో మంగళవారం మావోయిస్టుల వాల్ పోస్టర్లును, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలిమేల ఎస్సై తమాషారెడ్డి మాట్లాడుతూ కాలం చెల్లిన సిద్ధాంతాలతో, హింసను ప్రేరేపిస్తూ ప్రజలను భయభ్రాంతులను గురిచేసే మావోయిస్టుల సమాచారం అందించిన వారికి తగిన పారితోషికాన్ని అందిస్తామన్నారు. గ్రామాలలోనికి ఎవరైనా కొత్తవారు వచ్చిన వెంటనే మాకు సమాచారం అందించాలని, వాల్‌పోస్టర్లలో ఉన్న మావోయిస్టులను గుర్తించి సమాచారం అందించిన వారికి వారిపైన ఉన్న రివార్డును అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై తమాషారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పొలాలకు వెళ్లేందుకు రోడ్డు వేయాలి

ప్రభుత్వానికి రైతుల వేడుకలు

సొంత ఖర్చులతో గుంతలను పూడ్చివేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ రావుపల్లి రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే వర్షాకాలం వచ్చిందంటే చాలు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు ఎరువులు,విత్తనాలు వేసుకొని వెళ్ళాలన్న,ద్విచక్రవాహనం, కాలి నడకన వెళ్లాలన్న నరకయాతన అనుభవిస్తున్నామని రైతులు వాపోతున్నారు.ఎన్నోసార్లు ట్రాక్టర్లు గుంతల్లో దిగబడితే జేసీబీల సాయంతో ట్రాక్టర్లను తీసిన రోజులున్నాయని చెబుతున్నారు. అయితే ఇబ్బందులు చూడలేక ఆ ప్రాంతంలో పొలాలున్న రైతులు కలిసి తలా కొంత డబ్బులు వేసుకొని సొంత ఖర్చులతో రోడ్డుపై భారీగా ఉన్న గుంతలను మూడు కిలోమీటర్ల మేర పూడ్చినట్లుగా తెలిపారు. మెరుగైన రహదారి ఏర్పాటు కావాలంటే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పట్టించుకోని రోడ్డుపై మట్టి పోయాలని వేడుకొంటున్నారు.

డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు

మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు కడారి మాలతీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లా కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని, లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, దీనిపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం సరికాదని మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి మాలతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చేసిన ఆరోపణలలో నిజం లేదనీ, అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని ప్రతి ఇల్లు లేని పేదవాడికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు.లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని ఎవరి ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వావిళ్ళ కోమల, అర్బన్ ప్రధాన కార్యదర్శి జంబోజు పద్మ, బట్టు శ్రీలత, ఎద్దు పుష్ప, నాలిక పరమేశ్వరి, పద్మ, శారద, మంగ, సారక్క, మహిళా కౌన్సిలర్లు రేణుక, రజిత తదితరులు పాల్గొన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించాలి

లోతట్టు ప్రాంతాలపై జిల్లా కలెక్టర్ ప్రణాళిక చేపట్టాలి

ఐటీడీ ఏ పాలక మండలి పై తక్షణమే ఏర్పాటు చేయాలి

ఫారెస్ట్ అధికారులు సమయమనం పాటించాలి

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

అధికారులను హెచ్చరించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)



అధికారులు ములుగు జిల్లాలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరించే మార్గం ఎంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను హెచ్చరించారు. ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల శ్రీజ ఐటీడీఏ పీవో చిత్రమిత్ర ఏటూరునాగారం ఏ ఎస్పి మహేష్ ఫారెస్ట్ శాఖ జిల్లా అధికారి రాహుల్ కిషన్ యాదవ్ జిల్లా వైద్యాధికారి ఆలమ్ అప్పయ్య ఐటీడీఏ ఇంజనీరింగ్ ఈఈ వీరభద్రం డీ డబ్ల్యూఓ స్వర్ణలత లెనిన, ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పోచం ఇతర ఉన్నత శాఖ అధికారులతో రెండు గంటల పాటు మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. గతేడాది లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొన్న తీరును, గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఐటిడిఎ సమావేశపు గదిలో ఆయా శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలు హాస్టళ్ల ప్రారంభమైనందున సంబంధిత అధికారులు హాస్టల్లో మైనర్ రిపేర్లు వసతులు పాఠ్యపుస్తకాలపై ముందస్తుగా ఆలోచన చేయాలన్నారు. వర్షాకాలం సీజన్ రాబోతుందని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేలా కార్యచరణ ప్రారంభించాలన్నారు.ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో విద్యుత్ అంతరాయం తీవ్రంగా ఉంటుందని ఆరోపణలు వస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని విడాలని, నిరంతరం గ్రామాలకు విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్నారు. పంట పొలాలకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఐటిడిఏ పాలకమండలి సమావేశం గతంలో ఎప్పుడో నిర్వహించారని మళ్లీ సమావేశాలు జరగడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మూడు నెలలకో మారు పాలకమండలని నిర్వహించుకునే విధంగా ప్రణాళిక చేపట్టాలన్నారు.

తెలంగాణ చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి గంజాయి మత్తుమందు రవాణా జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయని వాటి నివారించే విధంగా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల జరుగుతున్న అత్యాచారాలను మంత్రి అధికారులకు సూచించారు. అత్యాచారాలు నిర్మూలించే విధంగా పోలీస్ శాఖ కషి చేయాలన్నారు. ఫారెస్ట్ శాఖ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. రైతులకు ఎన్నో సంవత్సరాలుగా వారి భూములకు హక్కు పత్రాలు కలిగి ఉన్నారని వారిని ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. వీలైతే అటవీ శాఖ ద్వారా రైతులకు నర్సరీలు ఏర్పాటు చేయించి వారికి సహకరించాలన్నారు.

ఇరిగేషన్ శాఖ అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించాలని తెలిపారు. వాగులు దాటలేక ప్రాణం పోయిందని, గర్భిణీ స్త్రీలు అవస్థలు పడ్డారని ఆరోపణలు రావద్దన్నారు. ప్రస్తుతం కొండాయి జంపన్నవాగుపై తాత్కాలిక ఐరన్ వంతెన నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి వాగులు ఎక్కడ ఉన్న ఇరిగేషన్ అధికారులు గుర్తించినట్లయితే తాత్కాలికంగా ఇలాంటి ఏర్పాట్లు చేయడానికి నా వంతుగా కషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఐటిడిఎ ఏపీవో వసంతరావు, ఆయా మండలాల తహసీల్దారులు విద్యా వైద్యశాఖ అధికారులు ఇరిగేషన్ ఆర్అండ్‌బీ జీసీసీఐటిడిఏ లోని ఆయశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి





వరద సహాయక చర్యల కమిటీలు ఏర్పాటు

ప్రణాళిక బద్దంగా వరదల బారినుండి ప్రజలను రక్షించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవ తెలంగాణ-భూపాలపల్లి

జిల్లా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వర్షాలు, వరదలు సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం సాధారణ కంటే ఎక్కువ వర్షాలు కురవడం వల్ల వరదలు వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాకు నలు వైపులా వాగులు ఒక వైపు గోదావరి నది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తయారు చేయాలని తెలిపారు.మండల స్థాయి అధికారులతో, జిల్లా స్థాయి అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో వరద ఉధతికి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. చెరువుల పటిష్టతపై 15 రోజుల్లోగా నివేదిక అందించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రభావం ఉంటుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ట నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని తెలిపారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, అత్యవసవర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు.గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు.

అనంతరం ఎస్పీ ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ గతేడాది భూపాలపల్లి జిల్లాలో కేవలం మూడు గంటల్లోనే ఎక్కువ వర్షపాతం నమోదయి వరదలు సంభవించాయని వరదల్లో అన్ని శాఖల అధికారులు చాలా కీలకంగా పని చేశారని అన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా ఒక స్పీడ్ బోట్ ను 10 మంది శిక్షణ కల్గిన సిబ్బందిని నియమించామని అత్యవసర సమయంలో ఉపయోగిస్తామన్నారు. ఎలాంటి అత్యవసరమైన పోలీసు శాఖ సహకరిస్తుందని గ్రామ స్థాయిలో వరదల గురించి అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సేవలకు పోలీసులు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి

సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించాలి

ప్రజావాణిని అధికారులందరూ హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు



అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్‌జీలతో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుంటారని ఆ నమ్మకాన్ని కోల్పోకుండా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో సమస్యలు తలెత్తితే వెంటనే తమ దష్టికి తీసుకురావాలని అధికారులకు ప్రజలకు 24/7 అందుబాటులో ఉంటానని తెలిపారు.అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సమస్యల పరిష్కారానికి కషి చేయాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఎస్సీ ఈడి తుల రవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, విద్యాశాఖ అధికారి పణిని, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లేనిన, మైనారిటీ అధికారి ప్రేమలత, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి పాల్గొన్నారు.

అధికారులందరూ సమయపాలన పాటించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని అన్ని శాఖలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యాలయ పరిసరాలు అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఐడిఓసి లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటును పరిశీలించారు. మొదటి విడతగా ఏర్పాటు చేసిన 100 కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ద్వారా కలెక్టర్ కార్యాలయం వరకు సోలార్ విద్యుత్ వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. ఒక్క రోజు దాదాపు 429 యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ పొదుపు చేయాలనే లక్ష్యంతో ఐడిఓసి కార్యాలయంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, విడతల వారిగా అన్ని శాఖలకు సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ మహేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై తమంతగా కృషి చేస్తున్నాం

టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు పోలురాజు

నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తమ వంతు బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు టీఎన్జీవోఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలరాజు కలెక్టర్‌కు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ దివాకర ను టి ఎన్జీవోస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీ ఓఎస్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య కోశాధికారి భూక్యాలాల్ వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి గడ్డం రమాదేవి సహాయ కార్యదర్శి సరిత అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత రాంగోపాల్ అనిల్ కుమార్ యశ్వంత్ శ్రీనివాస్ స్వామి భవిత వర్ష తదితరులు పాల్గొన్నారు.

సాగుభూములకు హక్కుపత్రాలు ఇప్పించాలి

-మంత్రి సీతక్కకు గిరిజనుల వినతి

నవతెలంగాణ-వెంకటాపురం

కోమరం భీం కాలనీ వాసులు గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరుతూ జీపీస్పీ ఆధ్వర్యంలో గిరిజనులు మంగళవారం పంచాయితీరాజ్ మంత్రి సీతక్కకు వినతిపత్రాన్ని అందజేశారు. కొమరం భీం కాలనీ వాసులు తమ సాగులో ఉన్న భూములకు హక్కులు పత్రాలు ఇవ్వాలని కోరుతూ.. స్థానిక రెవెన్యూశాఖ కార్యాలయం ఎదుట ఆదివాసీలు నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఆ దీక్షలు 9రోజులకు చేరుకున్నాయి.అయిన కనీసం రెవెన్యూశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పిర్యాదులో పేర్కొన్నారు. ఆదివాసులు సాగు చేస్తున్న భూమికి హక్కు పత్రాలు కల్పించాలంటూ గిరిజనేతరులు ఆ భూమిని దేవుడు మాన్యం పేరుతో ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, ఆ క్రమంలో గిరిజనేతరులకు ఆదివాసులకు ఘర్షణ వాతావరణంలో ఆదివాసి మహిళపై దారుణమైన దాడి చేసి తల పగలగొట్టిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు, అలాంటి భూమిని మళ్లీ సాగు చేస్తున్న క్రమంలో మండల అధికారి స్పందించకపోగా గిరిజనేతరులకు అండగా ఉంటూ ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క కూడా స్పందించి ఈ సమస్యను త్వరలో పరిష్కరించడానికి నా వంతు సహాయంగా నిలబడతానని హామీ ఇచ్చారు. గోండ్వానా సంక్షేమ పరిస్థితి ములుగు జిల్లా కార్యనిర్వ అధ్యక్షులు పూనెం ప్రతాప్, కొమరంభీం కాలనీఆదివాసులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



హత్యకు గురైన అంగన్వాడి టీచర్ రడం సుజాత కుటుంబానికి మంత్రి సీతక్క మంగళవారం 50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. సుజాత ఏటూరు నాగరం మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో నివాసం ఉంటుంది. కాగా బాధితురాలు తాడువాయి మండలం కాటపురం గ్రామంలో అంగన్వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. మే 14న ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో మధ్యలో ఇద్దరు దుండగులు ఆమెను అపహరించి అడవిలోకి తీసుకెళ్లి హత్య చేసిన సంఘటన తెలిసిందే. ఈ మేరకు స్పందించిన స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్లు వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం అందించి ధైర్యం తెలిపారు. సీతక్కతో పాటు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన ఐసిడిఎస్ అధికారులు ఉన్నారు.

కొండాయి వాగుపై ఐరన్ వంతెన నిర్మాణం

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం దొడ్ల కొండాయి సమీపాన గల జంపన్న వాగుపై ఎట్టకేలకు ఐరన్‌తో తాత్కాలిక వంతెన నిర్మాణం జరుగుతుంది. గత సంవత్సరం బ్రిడ్జి కొట్టుకుపోయి వరదనీరు గ్రామాల్లో చొరబడి చాలామంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ వర్షాకాలంలో అలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తాత్కాలిక వంతెన నిర్మాణానికి మంత్రి సీతక్క ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ప్రభుత్వం ముందస్తు చర్యలో భాగంగా 25 లక్షల రూపాయల నిధులను కేటాయించింది. కాగా వాగుపై మంగళవారం పనులను ప్రారంభించారు.

పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ దివాకర కొండాయివాగు వద్దకు వెళ్లి జరుగుతున్న పనులను పరిశీలించారు. శాశ్వత వంతెన నిర్మాణం అయ్యేంత వరకు ఇప్పుడు నిర్మిస్తున్న వంతెన బలిష్టంగా ఉండాలని తెలిపారు. మళ్లీ నాసిరకంగా పనులు చేపడితే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.ఈ పనులను ఐటిడిఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

గిరిజన సంస్కృతిపై అవగాహన

నవతెలంగాణ-వెంకటాపురం



గిరిజనుల సంప్రదాయంపై కాపేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సూర వీడు పంచాయితీ జి.కొండాపురం గిరిజనులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె నరసింహ మూర్తి హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గ్రామాల్లో గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగై పోతున్నాయన్నారు. గ్రామాల్లో గిరిజన పండగలు సంప్రదాయకం గా జరగటం లేదన్నారు. గ్రామాల్లో ఉన్న పెద్దలు ఆచార అలవాట్లు ఇప్పుడు ఉన్న పిల్లలకి తెలియ చేయాలని వివరించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు మనమే కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ యానిమేటర్స్ ఇందిరా, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లింకేజీలో సాధికారిత దిశగా నర్మెట సెర్ప్ మహిళలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాను అభివద్ధి పథంలో నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ అధికారి పురస్కారం పొందిన నర్మెట మహిళా సంఘాలతోనూ సంబంధిత సెర్ప్ అధికారులతోను, బ్యాంక్ అధికారులతోను కలెక్టర్ ను కలిసి సాధించిన ప్రగతిని వివరించారు. జిల్లాలోని నర్మెట్ట మండలములో డి.ఆర్.డి.ఏ సెర్ప్ క్రింద మహిళా సంఘాలు బ్యాంకు లింకేజీ పథకము క్రింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 16.00 కోట్లు లక్ష్యము కాగా 30 కోట్లు ప్రగతి సాధించగా హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖామాత్యులు ధనసరి అనసూయ (సీతక్క) మహిళా సంఘ ప్రతినిధులను, మండల ఏపిఎం, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ను ఘనంగా సన్మానించినట్లు , పురస్కారాలు ప్రధానం చేసినట్లు జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి మొగులప్ప కలెక్టర్ కు వివరించారు. సగటున ప్రతి మహిళా సంఘానికి 8.00 లక్షలు చేయడంతో ఎన్‌పీఏ ఓఎక్స్ గా ఉన్నదన్నారు. డీపీఎంలు, నిర్మల మండల సమాజ్ మహిళా సంఘ ప్రతినిధులు, మండల సిబ్బంది జిల్లా కలెక్టర్, జనగామ, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), జనగామ గార్లను కలిసి పురస్కారములను చూపించగా, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) కూడా సన్మానిస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ప్రథమంగా నిలిపేందుకు నిరంతరం కషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ అధికారి మొగులప్ప , డిపిఎంలు, ఏపీఎంలు, బ్యాంకు మేనేజర్, నర్మెట్ట మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వైద్యులు అందుబాటులో ఉండి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ కేంద్రంలోని సామాజిక ఉన్నతశ్రేణి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వానాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధుల అవగాహనతో ప్రజలకు సేవలు అందించేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులకు సక్రమంగా హాజరు కావాలని ఆదేశించారు. రోగుల కోసం మరిన్ని సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మౌలికవసతుల కల్పనపై అధికారులని అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉపవైద్యాధికారి డాక్టర్ సుధీర్, డాక్టర్ శంకర్, డాక్టర్‌జనార్దన్, డాక్టర్ ప్రసన్న క్రిష్ణ, సీహెచ్‌ఓ సాంబయ్య, ఇతర వైద్యాధికారులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ : జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలోని, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, మిషన్ భగీరథనీళ్ల సర్వేలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ధరణి సంబంధిత రికార్డులను పరిశీలించి, రికార్డ్ కార్యాలయము రికార్డులను పరిశీలించడం జరిగింది. అనంతరం మిషిన్ భగీరథ నీళ్ల సర్వేని ఎంతవరకు వచ్చిందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఉద్యోగుల హాజరు రిజిస్టర్ను పరిశీలించిన పరిశీలించి అక్కడే ఉన్న రోగులను యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసి అనంతరం వంటశాలను పలు గదులను పరిశీలించారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మరమతు చేయించాలని స్పెషలాఫీసర్ కి చెప్పారు. పాఠశాలలో స్టోర్ రూమును పరిశీలించగా కుళ్లిపోయిన ఉల్లిగడ్డలు ఉండగా, సంబంధిత వారిని మందలించడం జరిగింది. అన్ని విధాల సక్రమంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సుమన్, ఆర్ ఐ అనిల్, సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్పోర్ట్స్ స్కూల్ 4వ తరగతిలో ప్రవేశాల కొరకు విద్యార్థిని, విద్యార్థులు ఎంపికకు సిద్ధం కావాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్ రెడ్డి మంగళవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూలు నాలుగో తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఎంపిక కార్యక్రమం చేపట్టిందని మండల స్థాయిలో ఎంపికైన వారికి ఈ నెల 29 న జిల్లాస్థాయిలో ధర్మకంచలోని మినీ స్టేడియం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు విద్యార్థుల ఎత్తు, బరువు, 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బోర్డ్ జంప్, 800 మీటర్స్ రన్, 6 %ఇ%10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్పుట్, వెర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ వంటి అంశాలలో ఉత్తీర్ణులు అవ్వాలని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లో చేరే విద్యార్థులు 2015, సెప్టెంబర్ 1వ తేదీ నుండి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. సమర్పించవలసిన ధ్రువీకరణ పత్రాలు ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుండి స్టడీ సర్టిఫికెట్ తీసుకోవాలని, అదేవిధంగా డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం దిగిన 10 పాస్ ఫోటోలు, మూడో తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము వంటి ధ్రువీకరణ పత్రములతో అర్హత గల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే ఎంపికకు ఈనెల 29వ తేదీన ఉదయం 8:30 గంటలకు ధర్మ కంచ లోని మినీ స్టేడియంలో హాజరు కావాలని కోరారు.

అక్రమ భూ పట్టాలను రద్దు చేయాలి

- శ్రీపతిపల్లిలో బాధిత కుటుంబాల వేడుకోలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూమి లేని నిరుపేదలకు ఒక్కొక్కరికి ఎకరం చొప్పున 35కుటుంబాలకు సాగు చేసుకుని జీవించాల నే ఉద్దేశ్యంతో కేటాయించింది. అప్పటి నుంచి తమ కుటుంబీకులు వ్యవసాయం చేసి జీవనం సాగించారని కాగా, తమకు ఎదిగిన పిల్లలతో కుటుంబం సాకలేక, పెట్టుబడికి లేక కూలీనాలీ కోసం వలస వెళ్మామని, కొందరు గ్రామంలోని వ్యక్తుల ప్రోద్భలంతో తమకు తెలియకుండానే వేరే వ్యక్తులు తమ పేరిట ఉన్న భూమిని పట్టా చేసుకున్నారని చిల్పూర్ మండలం శ్రీపతిపల్లిలో ఈ ఘటన జరిగింది. ఈ మేరకు బాధితులు చేర్యాల పోషయ్య, నీల చిన్న వెంకటయ్య, పెద్ద వెంకటయ్య, సాయమ్మ, కనకమ్మ విలేకరులతో మాట్లాడుతూ 1990-91లో భూమిలేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరించి భూములు ఇచ్చిందని, 69-ఏ సర్వేనంబర్‌లోని సీలింగ్ భూమిని తమకు ఒక్కో ఎకరం చొప్పున ఇవ్వగా, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. గతంలో ఈభూమిలో వ్యవసాయం చేసి అపరాలు కూడా పండించారని, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండక, పూట గడవకపోవడంతో బ్రతుకుతెరువు కోసం వలసలు వెళితే ఇంతటి అన్యాయం జరిగిందని వాపోయారు.

అక్రమపట్టా చేసుకొని వ్యవసాయం సాగు చేస్తున్నారని, తమ భూమిలో ఎలా సాగు చేస్తారని పలుమార్లు ప్రశ్నించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. రెవెన్యూ అధికారుల చుట్టూ ఏండ్లుగా తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా అక్రమ పట్టాల్ని రద్దుచేసి, తమ భూములు తమకు దక్కేలా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

గత యాసంగి పంట నష్టపరిహారం ఏమైంది ?

- గృహజ్యోతి పథకం అందరికీ అందడం లేదు
- జెడ్పీ సమావేశంలో సభ్యుల నిలదీత
- జిల్లా ప్రగతికి సహకరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ

గత యాసంగి సమయంలో ప్రకృతివిపత్తువల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందడం లేదని జెడ్పి సమావేశంలో సభ్యులు అధికారులను నిలదీశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పిచైర్‌పర్సన్ గిరిబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకుర్తి జెడ్పిటిసి శ్రీనివాసరావు, రఘునాథ్ పల్లి జెడ్పిటిసి బొల్లం అజయ్‌తోపాటు గుడి వంశీధర్ రెడ్డిలు రైతుల పంట నష్టపరిహారం పై మాట్లాడారు. ఇప్పటికీ ప్రభుత్వం రైతులకు ఎందుకు పంట నష్టపరిహారం డబ్బులు అందించలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ అందుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి పంపగా నిధులు మంజూరయ్యాయని కానీ బ్యాంకుల్లో డబ్బులు పడకపాస్ కాలేదన్నారు. త్వరలో రైతు ఖాతాలో డబ్బులు పడనున్నట్లు చెప్పారు. అనంతరం ప్రధానంగా జిల్లాలో పేదలకు మెరుగైన వైద్యం అందడం లేదని పలువురు జడ్పిటిసిలు, ఎంపీపీలు అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై స్టేషన్ ఘన్పూర్ జెడ్పిటిసి రవి మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుడు సమయపాలన పాటించడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆస్పత్రిని దర్శించినప్పుడు సమాచారం లేకుండా డుమ్మా కొట్టాడని అలాగే అదనపు కలెక్టర్ పరిశీలనలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది అన్నారు. అయినప్పటికిని సదరు వైద్యునిపై వైద్యులు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అనంతరం పాలకుర్తి జెడ్పిటిసి శ్రీనివాస్‌రావుతో పాటు జఫర్‌గఢ్ జడ్పిటిసి బేబీ మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీలో గందరగోళం జరిగిందన్నారు.

దరఖాస్తులు ఇచ్చిన అనేకమంది లబ్ధిదారుల వివరాలు డాటా ఎంట్రీ కాలేదన్నారు. దీని ద్వారా వేలాదిమంది అర్హులైన ప్రజలు బహజ్యోతి పథకం లబ్ధిని పొందలేకపోతున్నారన్నారు. తిరిగి మరోసారి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని వారు కోరారు. ఈ విషయంపై స్పందించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయంపై సభ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. పలువురు ఎంపీపీలో జడ్పిటిసిలు మాట్లాడుతూ జిల్లాలో నిర్మించిన రైతు వేదికలో నిరుపయోగంగా మారాయి అన్నారు. వీటిని ప్రభుత్వం సద్వినియోగం లోకి తీసుకురావాలి అన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు, జిల్లాలోని జెడ్పీపీ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జిల్లా పురోగతిపై ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జిల్లా ప్రగతి పట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. పరిపాలన వ్యవస్థను మార్గదర్శకంగా ముందుకు నడపడమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామాల్లో, మండలాల్లో ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే తమ దష్టికి తీసుకురావాలని కోరారు. వాటిని పరిష్కరించేందుకు కషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు (ప్రజాపాలన, తదితర) పనులను పునః ప్రారంభిస్తామని తెలిపారు. యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకొని, సంబంధించిన శాఖల పనులను ప్రతిరోజూ పర్యవేక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వివరించారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించి, చేపట్టిన మౌలిక వసతుల (టాయిలెట్స్, తాగునీరు, ఫ్లోరింగ్, విద్యుత్, తదితర) పనులు జిల్లాలో 82 శాతం పాఠశాలల్లో పూర్తయిందని తెలిపారు. పది లక్షల మంది ఉపాధి హామీ పథకం కింద లబ్ది పొందుతున్నారని, ఈ మేరకు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీహెచ్సీలను ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విధులకు హాజరు కాని వైద్యులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, అన్ని మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు చికిత్స అవసరం : డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నేడు దేశంలో అమల్లో ఉన్న రాజకీయ పరిస్థితులకు వైద్యం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని, రాజకీయాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటిలో తప్పనిసరిగా కలిగి ఉండాలని, పాఠశాలల్లో విద్యార్థులకు రాజ్యాంగాన్ని బోధించడం కచ్చితంగా అమలు చేయాలని పీసీసీ సభ్యులు, రాజకీయ విశ్లేషకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. నేటి రాజకీయ పరిస్థితుల పట్ల ఆయన తనదైన శైలిలో వినూత్నంగా వివరించారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు చికిత్స అవసరమే. అందించాల్సిందే. కానీ అంతకంటే ముందు నేడు ఉన్న రాజకీయ పరిస్థితుల మూలాల గురించి లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోనే ఉన్నతమైన రాజ్యాంగాన్ని మనకు అందించారని, ప్రతి భారత పౌరుడు ఆ రాజ్యాంగాన్ని కచ్చితంగా చదవాలని కోరారు. చికిత్స అందించినప్పుడే భవిష్యత్తు తరాలపై రాజకీయ దుష్పరిణామాలు ఏర్పడకుండా జాగ్రత్త పడొచ్చని చెప్పారు.

నేటి రాజకీయాలు కులతత్వాన్ని, మతత్వాన్ని ఆసరాగా చేసుకుని మనుగడ సాగిస్తున్నాయని, ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నాయని, ప్రజల ఆలోచనలను రాజకీయ పార్టీలు నాయకులు అపహరణ చేస్తున్నారని, వారసత్వ రాజకీయాలు, వంశపారంపర్య రాచరిక పాలన తదితర మూలాల ఆనవాళ్లు నేటికీ మన రాజకీయాల్లో పసుపుటంగా కనిపిస్తున్నాయన్నారు. డబ్బు, మద్యం ప్రభావం ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నార్థకంగా చేస్తున్నాయన్నారు. అధికార దాహం కోసం పాకులాడుతూ విలువలతో కూడిన రాజకీయాలలో నాయకులు ఎప్పుడూ అక్క ఎక్కించాలని పేర్కొన్నారు. ఉన్నత వర్గాల వారు రాజకీయాలను తమ సొంత ఆస్తుల లాగా భావిస్తున్నారని అభిప్రాయపడ్డారు. సామాన్యులకు రాజకీయాల పట్ల అవగాహన కలిగించుకునే అవకాశాలను కల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రతి ఉద్యోగానికి ఒక అర్హతను ప్రతిపాదించిన మన దేశంలో రాజకీయాలకు ఎందుకు అర్హతలు ప్రతిపాదించలేదు. అంతు పట్టడం లేదన్నారు రిజర్వేషన్లు ఇస్తున్నామనే భ్రమలో కొన్ని వర్గాలు ప్రజలను ఉంచుతున్నారని, సంపదపై ప్రజలందరికీ సమాన హక్కులు ఉంటాయని గుర్తు చేశారు.

ఈ రాజకీయ దుష్పరిణామాలను సమాజం నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని, అందుకోసము ప్రతి భారత పౌరుడు రాజ్యాంగాన్ని కచ్చితంగా పఠించాలని, అవగాహన కలిగి ఉండాలని, ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు తరగతి గదుల్లో రాజ్యాంగాన్ని కచ్చితంగా బోధించాలని అభిప్రాయపడ్డారు. ప్రజలకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా తెలిసి ఉండాలన్నారు. విద్యా, ఉపాధి, వ్యాపార రంగంలో, రాజకీయరంగంలో, ఆస్తి పంపకంలో తరతమ బేధాలు ఉండొద్దన్నారు. రిజర్వేషన్లు కల్పిస్తున్నామని ఎస్టీ, ఎస్సీ, బీసీలను పాలకులు భ్రమలో ఉంచుతున్నారని, దామాషా ప్రకారం అవకాశాలు ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధంగా విద్యార్హతలు ప్రతిపాదించారో రాజకీయ పదవులకు కూడా స్థాయిని బట్టి విద్యార్హతలను నిర్ణయించినప్పుడే ఉత్తమమైన పరిపాలన ప్రజలకు అందుతుందని చెప్పారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండలంలోని పెద్ద తండా కె గ్రామానికి చెందిన, మేడ్చల్ జిల్లా బాచుపల్లి తహసిల్దార్ లావుడియా ఫుల్‌సింగ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద తండా కె ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి 8 నోట్ బుక్స్ చొప్పున 2 నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫుల్ సగ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులుదాతల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యలో రాణించినప్పుడే పాఠశాలకు, గ్రామానికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యత అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేసేందుకు విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జగన్ సింగ్, శేషగిరిరావు, వెంకట నరసయ్య, విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

అష్టదళ పాద పద్మారాధన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో అష్టదళ పాద పద్మారాధన పూజ పండితుల వేద మంత్రోచ్ఛరణలతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప సన్న, అర్చకులు బి.రవీందర్ శర్మ సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్లను కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను మండల కాంగ్రెస్ పార్టీ నేతలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోల్లంపల్లి నాగేందర్, బొయిని రాజు ,దామెర నాగరాజు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని నిలుబండకు చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జగన్ అకాల మరణం పట్ల మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సిందే రమోజీ ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు. బీఆర్ఎస్ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్‌రాము, రైతుసమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ దీకొండ వెంకటేశ్వరరావు, దూలం సతీష్‌గౌడ్, నిలిబండ మాజీ సర్పంచ్ గుగులో విమలసోమానినాయక్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి : సీపీఎం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం చిన్నంచర్ల గ్రామ శివారులో ఉన్న 174 సర్వే నెంబర్‌లో నిరుపేదలు వేసుకున్న గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఎం మండల ఇంచార్జ్ విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్‌లు డిమాండ్ చేశారు.ఇండ్లు లేని నిరుపేదల గుడిసె వాసుల పోరాటం మంగళవారం నాటికి నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి గుడిసెవాసుల సంఘం నాయకులు పర్వతం నరసింహులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు లక్షలాదిమందిగా ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు లేక ఇండ్ల అద్దె కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సొంత ఇంటి స్థలం లేకనే ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు గుడిసెలు వేసుకుంటున్నారని నిరుపేదలపై పోలీసులు కర్కషంగ వ్యవహరిస్తూ గుడిసె వాసులపై ఉక్కుపాదం మోపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలపై నిర్బంధం చేయకుండా ప్రభుత్వ భూమి నిరుపేదలకు పంచి పేదల ప్రభుత్వమని నిరూపించుకోవాలన్నారు. బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వే నెంబర్ గల భూమిని కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ఆక్రమించుకుంటే ఎలాంటి కేసులు పెట్టకుండా పేదల కోసం పోరాటాలు చేస్తున్న సిపిఎం నాయకులపై కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. రెవెన్యూ కోర్టుఇచ్చిన తీర్పుకాపీలను గౌరవతెలంగాణ హైకోర్టుకు అందించకుండా స్థానిక తహసిల్దార్ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు పరోక్షంగా సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చే వరకు ఐద్వా సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో వెంకటవ్వ బాలరాజు, శోభ బుచ్చవ్వ రాములు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి జువారి రమేష్ పేర్కొన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయంలో తనిఖీలు భాగంగా కార్యాలయానికి రావడం జరిగింది. ఈ సమయంలో జువారి రమేష్ కలెక్టర్ ను కలిసి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. కస్తూరా గాంధీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులతో సంబంధం లేకుండా స్పెషలాఫీసర్ పాఠశాల మైనర్ రిపేర్ ల కోసం వచ్చిన అభివృద్ధి నిధులు రూ.6 లక్షలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ప్రమేయం లేకుండా ఫోర్జరీ సంతకాలతో తీర్మానం చేసి 1,50,000 విత్ డ్రా చేయడం జరిగింది. అమ్మ ఆదర్శ కమిటీల ప్రమేయం లేకుండా నిష్టారంసారంగా వ్యవహరిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరడిగినా వారిపై స్పెషల్ ఆఫీసర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతుందని తెలియజేశారు. స్పెషలాఫీసర్ పై చర్యలు తీసుకోని పక్షంలో పాఠశాల పిల్లల తల్లిదండ్రులు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ దుర్గా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అనారోగ్యంతో హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని తాటికొండ కు చెందిన సీనియర్ పాత్రికేయులు నారబోయిన గోపాల్‌ను మంగళవారం తన బాల్యమిత్రులు పరామర్శించి, శస్త్ర చికిత్స కోసం రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్ (కొత్తపల్లి), నోముల రాజేశ్వర్ రెడ్డి, వకుళమాల, కొండ పర్తి రమాదేవి, బొంకూరి యాదగిరి, మారపాక(కబడ్డీ) రాజు, కుంచాల రాజు, ఉమారాణి, పాండరి, బి మహేష్‌నాయక్, చల్లా సంపత్ రెడ్డి, నీరటి ఎలేంద్ర, వలబోజు రమ్యశ్రీ, కందుల దివ్య, జి.మల్లేశం, గద్ద రాజు, మనిదీప్ ఉన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలి చేనేత కార్మికుల బలోపేతానికి ఐక్యంగా ఉద్యమించాలని రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీపీ వేముల బాలరాజు నేత పిలుపునిచ్చారు. మంగళవారం చిల్పూర్ మండలం చిన్నపెం డ్యాల గ్రామంలో నియోజక వర్గ ఇంచార్జీ గజ్జల దామోదర్ నివాసంలో జిల్లా కార్యదర్శి చింతకింది క్రిష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పద్మశాలిల సముచిత స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. హక్కుల కోసం పోరా డాలని అన్నారు. జీవనోపాధి కరువై ఆత్మహత్యలకు పాల్పడిన చేనేత కుటుంబా లకు రూ.5లక్షలు ఎక్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిం చాలని డిమాండ్ చేశారు. పద్మశాలిలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని, కాంగ్రెస్ పాలనలో సముచిత స్థానం ఉంటుందన్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి అండగా ఉండాలని అన్నారు. ఈ నెల 25న సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహించబోతున్నట్లు వారు పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నియోజకవర్గ ఇంచార్జీ గజ్జల దామోదర్ నేత, జిల్లా కాంగ్రెస్ చేనేత ఇంచార్జి శ్యామల పరమేశ్వర్ నేత, చింతగింది బిక్షపతి నేత, పేరాల నాగభూషణ్ నేత, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి

నవతెలంగాణ-తరిగొప్పుల

గ్రామ పంచాయతీ సిబ్బందికి గత 5,6 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని, కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పాండు ఆధ్వర్యంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు.

బాలల హక్కులను కాపాడాలి

నవతెలంగాణ-పాలకుర్తి

రాజ్యాంగం బాలలకు కల్పించిన బాలల హక్కులను కాపాడాలని బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకులు ఎడవెల్లి సోము అన్నారు. మంగళవారం పాలకుర్తి ఎస్ఐ ప్రసన్న కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోము మాట్లాడుతూ సుల్తానాబాద్‌లో బాలికపై జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు. పాలకుర్తి మండలములో ఇటుక బట్టి లలో బాలికలకు ఎలాంటి రక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాల,బాలికలకు రక్షణ కల్పించాలని సోము ఎస్ఐ ని కోరారు.